నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
1
ఆదివారం | డిసెంబర్24,2023 | www.navatelangana.com

రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయునిపై విచారణ చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల

రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీఓ కార్యక్రమంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటీ శంకర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు చదువు చెప్పాల్సిన దామరచర్ల మండలం కోండ్రపోల్ ప్రభుత్వ పాఠశాలలోని ఒక ఉపాధ్యాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అలవాటుపడి, విద్యార్థులకు చదువు చెప్పకుండా వృత్తిని అపహస్యం చేస్తూన్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదా, నాయక్, వీరన్న శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచులకు ఘన సన్మానం


నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని గ్రామాల సర్పంచుల పదవి కాలం జనవరి 31 నుండి ముగుస్తుండడంతో చివరి జనరల్ బాడీలో వారిని సన్మానించారు. ఐదు సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమయ్యారని, తమ శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. అధికారులను సైతం సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కురుపయ్య, జెడ్పిటిసి ఇరుగుమంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన శశిధర్ రెడ్డి, ఎంపిటిసిలు చైతన్య వీరయ్య ,శ్రీరామ్ రెడ్డి ,మేక లలిత, ఎంపీడీవో జానయ్య, ఎమ్మార్వో శర్మ సర్పంచులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, సైదులు, ఝాన్సీ ప్రవీణ్, చిర్ర మల్లయ్య, మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, నాగమణి, కృష్ణవేణి, రామచంద్రయ్య, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగర్ కష్టాలు...

తెలుగు రాష్ట్రాల వరప్రదాయనిగా ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇప్పుడు వెలవెలబోతుంది. దాదాపు 22 లక్షల ఎకరాలకు నీరు అందించే జల ధార ప్రాజెక్టు పదేండ్లుగా నీటితో కళకళలాడింది కానీ ఇప్పుడు బోసిపోయింది. ఎగువ ప్రాజెక్టులకు ఆశించిన మేరకు నీరు చేరకపోవడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి వరద రాలేదు. ఇప్పుడు ప్రాజెక్టులో 154 టీఎంసీల నీరుంది. నీటిమట్టం 522 అడుగులకు చేరింది. మరో నాలుగు అడుగులు తగ్గితే అంటే 518 అడుగులకు చేరితే సాగునీటికి నీటిని విడుదల చేయరు. కేవలం తాగునీటి కోసం మాత్రమే జలాలను ఉపయోగిస్తారు. ఎడమ కాలువ పరిధిలో ఉన్న నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతులు ఆందోళన చెందుతున్నారు.దశాబ్ది కాలం తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీరు లేక అట్టడుగు స్థాయికి చేరుకుంది.10 సంవత్సరాల తర్వాత సాగర్ నీటి నిల్వ పూర్తి తగ్గిపోయింది. దీనితో జంట నగరాలకు తాగునీటి కష్టాలు ఎదురుకానున్నాయి. ప్రధానంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వను అంచనా వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రాఫ్‌హాలిడే ప్రకటించాలని నిర్ణయం తీసుకుంది.

- డెడ్ స్టోరేజీకి చేరిన సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం
- క్రాప్ హాలిడే తప్పదా ?
- బీళ్లుగా మారనున్న 3.19లక్షల ఎకరాలు
- ఆయకట్టులో కరువుఛాయలు..



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మేజర్ల కింద 3.03.350 ఎకరాలు ఆయకట్టు ఉండగా 41 ఎత్తిపోతల పథకాల కింద 90,912 ఎకరాలు ఉంది. మొత్తం 3,94,285 ఎకరాలకు సాగునీరు అందేది. క్రాప్‌హాలిడే కారణంగా ఈ ఆయకట్టు మొత్తం బీడుగా మారే పరిస్థితి ఉంది.ప్రస్తుతం నాగార్జునసాగర్ 522.80 అడుగుల నీటి మట్టం మాత్రమే ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల అవసరాల మేరకు 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకునేందుకు ఒప్పందం జరిగింది.ఈ నేపథ్యంలో 510 అడుగుల కంటే నీటి మట్టం తగ్గితే హైదరాబాద్ .తాగునీటిపై ప్రభావం చూసే పరిస్థితి ఉంటుంది. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కృష్ణా బేసిన్‌లో వర్షాలు తక్కువగా పడడంతో తెలుగు రాష్ట్రాల పరిధిలోని ప్రాజెక్టులకు సుమారు 150 టీఎంసీల నీరు మాత్రమే ఇన్‌ఫ్లో వచ్చింది. భారీ ఇన్‌ఫ్లో ఉంటేనే రెండు తెలుగు రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో ఇన్‌ఫ్లో లేకపోవడంతో సాగునీటి అవసరాలను పక్కకు పెట్టారు. ఈ క్రమంలోనే సాగర్ ఎడమకాల్వ కింద సాగునీటిని విడుదల చేయలేదు.

75వేల ఎకరాల్లో బోరు బావుల ద్వారా వరిసాగు..

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టు పరిధిలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో బోరుబావులు, ఊటబావుల ద్వారా రైతులు సుమారు 75వేల ఎకరాల్లో యాసంగి వరిసాగు చేస్తున్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరు ఆధారంగా స్వల్పకాలిక వరివంగడాలను నాటు వేస్తున్నారు. ఈ ఆయకట్టుకు ఈ మూడు నెలల పాటు సరిపడా విద్యుత్ అందితేనే వరిసాగు గట్టెక్కనుంది.

బీళ్లుగా మారనున్న 3.19లక్షల ఎకరాలు

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో పదేండ్ల తరువాత రైతుల భూములు సుమారు 3.19లక్షల ఎకరాలు బీళ్లుగా మారనున్నాయి. యాసంగి సీజన్‌లో కేవలం నీటి ఆధారంగానే మెట్ట పంటలైన వేరుశెనగ, కంది, పెసర, మినుము వంటి పంటలు పండిస్తారు.సాగర్ ఆయకట్టులో ఈ పంటలు పండించేందుకు రైతులకు నీటి వసతి లేకపోవడంతో ఆయకట్టు పూర్తిగా బీళ్లుగా మారే పరిస్థితి ఉంది. ఆయకట్టులో కేవలం నీటి వసతి ఉన్న 75వేల ఎకరాల్లో మాత్రమే వరిసాగు చేస్తున్నారు.మిగిలిన 3.19 లక్షల ఎకరాల్లో నీటి వసతి లేకపోవడం వల్ల మెట్టపంటలు కాని వరి సేద్యం కాని చేసే పరిస్థితి లేకుండా పోయింది. కాగా 2003లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రాఫ్‌హాలిడేను ప్రకటించగా 20 ఏండ్ల తర్వాత వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ యాసంగిలో ప్రభుత్వం క్రాప్‌హాలిడేగాప్రకటించింది.

ఆయకట్టులో కరువుఛాయలు ..

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వ పరిధిలో కరువు చాయలు అలుముకున్నాయి. ఎప్పుడూ కూడా ఈ డిసెంబర్ మాసంలో ప్రాజెక్టు నిండుకుండలా ఉంటుంది. నీటి విడుదలకు ఒక అవకాశం కూడా ఉంటుంది. దాదాపుగా పది సంవత్సరాలు తర్వాత కరువు చాయలు వచ్చినట్లు అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఒక అభిప్రాయానికి వచ్చి క్రాఫ్ హాలిడే ప్రకటించాలని నిర్ణయించింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎడమ కాల్వలు పూర్తిగా నీళ్ల లేక బోసిపోతున్నాయి. దాదాపుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో 22 లక్షల ఎకరాల్లో ఎకరాల్లో నాగార్జునసాగర్ నుంచి వచ్చే కుడి, ఎడమ కాలవల ద్వారా సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా వరి పంటలు పండిస్తారు. నవంబర్ 29వ తేదీన నీటి విడుదల అంశం సంబంధించి రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం నెలకొంది. డిసెంబర్ మూడో తేదీన తాత్కాలికంగా నీటి పంపకాల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం సద్దుమణిగిన ప్రస్తుతానికి ఆ ఉద్రిక్తులు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలోనే డ్యాం ని అంతా కూడా కేంద్ర బలగాలు అదుపులోకి అధీనం లోకి తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పై రైతులు కూడా భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అవసరమైనప్పుడు నీటిని దిగువకు విడుదల చేయాలన్న ఒక డిమాండ్ కూడా రైతుల నుంచి వస్తుంది. 510 అడుగుల వరకు కూడా గతంలో ఉన్నప్పుడు రైతులకు నీరు అందించిన నేపథ్యంలో రైతులు మరోసారి డిమాండ్ తెరపై తీసుకొస్తున్నారు. 510 అడుగుల వరకు కూడా రైతులకు నీరు అందించాలి గతంలో కూడా ఎటువంటి ఘటన చోటుచేసుకుంది అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తాగు నీటి కి అవసరం ఉంటుంది కాబట్టి తాగునీటి కోసం నీటిని పొదుపుగా వాడుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లయితే తెలుస్తుంది. మొత్తంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నెలకొన్న తాజా నీటి నిలువ సామర్థ్యం రాష్ట్రాలను ఆందోళనకు గురిచేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి కచ్చితంగా కా హాలిడే ప్రకటించాలన్న ఒక అభిప్రాయానికైతే వచ్చింది.

మట్టపల్లిలో ముక్కోటికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-మఠంపల్లి



ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుండే స్వామివారి వైకుంఠ ద్వారాదర్శనం కోసం భక్తులు బారులు తీరారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశేష అర్చనలు కావించారు.ఈ సందర్భంగా లక్షఆరెపత్రితో ఘనంగా పూజ నిర్వహించారు. సంస్కృతి కార్యక్రమాలు హరికథలు, బుర్రకథలు,సంగీత కచేరి వంటివి నిర్వహించారు.ఆలయంవద్ద ఉన్న వివిధ కులాల అన్నదాన సత్రాల ద్వారా వైకుంఠ ఏకాదశి వచ్చిన వేలాదిమంది భక్తులకు అన్నదానం చేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చైర్మన్ చెన్నూరు మట్టపల్లి రావు,చెన్నూరు విజయకుమార్, కార్య నిర్వాహణాధికారి సిరికొండ నవీన్,పాలక మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



ఎంజీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రేమ్‌సాగర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా కోర్రిపల్లి ప్రేమ్ సాగర్, హాస్టల్స్ అండ్ మిస్సెస్ డైరెక్టర్ గా డా దోమల రమేష్‌ను నియమిస్తూ ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో డా ప్రేమ్‌సాగర్ బయోటెక్ విభాగం అధిపతిగా, హాస్టల్స్, మెసేజ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. డా దోమల రమేష్ సుధీర్ఘ కాలం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా, కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అవకాశాలను సద్వినియోగ పరుచుకుని విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఇరువురి నియామకం పట్ల రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణప్రియ, డా రామచందర్ గౌడ్, పరీక్షల నియంత్రణ అధికారి డా మిరియాల రమేష్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



ప్రజల దీవెనతోనే ప్రభుత్వ విప్ కాగలిగా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేర్‌టౌన్



ఆలేరు ప్రజలఅందరి ప్రేమ, అభిమానాలతో, ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో ఓటు వేసి దీవించారని,వారి దీవెనలతోనే రాష్ట్ర ప్రభుత్వ విప్ కాగలిగానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వం తరఫున జరిగిన క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు.ప్రపంచ ప్రజలందరూ అనురాగాలతో శాంతియుతంగా జీవించాలన్నదే ఏసుక్రీస్తు ముఖ్యసందేశం అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.ఎదుటి వారికి సహాయం చేయడం వారి బాధలలో పాలుపంచుకోవడం ప్రజలందరి మనస్సులలో వ్యక్తమైనప్పుడే అందరూ బాగుంటారని వివరించారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నియోజకవర్గం లోని1000 మంది క్రిస్మస్ సోదరులకు ప్రభుత్వం తరఫున కానుకలు అందజేశారు. క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చే కానుకలతో పాటు తన సొంత నిధులతో మరో రెండు వేల మందికి కానుకలు అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు, యాదగిరిగుట్ట పురపాలక సంఘం చైర్మెన్లు వస్పరి శంకరయ్య, ఎరుకల సుధా యమేందర్ గౌడ్, ఎంపీపీలు గంధ మల్ల అశోక్, చీర శ్రీశైలం సుధా హేమేందర్, కౌన్సిలర్లు సీహెచ్.సునీత, సంగు భూపతి, మాజీ సర్పంచ్ ఆకవారం మోహన్‌రావు ,కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు, ఎంఏ ఎజాజ్, వెంకటేశ్వరరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు ఎగిడి యాదగిరి, ఎమ్మెస్ విజయ్‌కుమార్, జైనుద్దీన్, ముదిగొండ శ్రీకాంత్, ఎండి బాబా పాల్గొన్నారు.

కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కరోనా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ఆలేరు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షరాజీపేట పీహెచ్‌సీ డాక్టర్ కే నవీన్ కుమార్ అన్నారు.శనివారం పీహెచ్‌సీ సెంటర్ వద్ద ఆయన మాట్లాడుతూ కరోనా కేసులు తిరిగి నమోదు అవుతున్నాయన్న వార్తల నేపథ్యంలో మాస్కులు ధరిస్తూ,సామాజిక దూరం పాటించాలన్నారు.శీతాకాలం చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధుల నిర్మూలనకు కాచి వడబోసిన మంచినీటిని తాగాలని కోరారు. చలితీవ్రత కారణంగా వాతావరణ మార్పులతో మండలంలోని గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పీహెచ్‌సీ సెంటర్‌లో వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఏఎన్ఎంలు సూపర్వైజర్లు,ఆశాకార్యకర్తల ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కొరకు పలు సూచనలు చేశారు.



అర్హులకు ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అర్హత కలిగిన నిజమైన పేదలకు అందే విధంగా గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సూచించారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్ల పాలనలో ప్రజల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్నికల హామీలు గాని, సంక్షేమ పథకాలు గాని గ్రామసభలు పెట్టి గ్రామంలో ఉన్న సర్పంచ్, ఎంపీటీసీతో కలిసి ప్రజలందరికీ సమక్షంలో అర్హత కలిగిన లబ్దిదారులను ఎంపిక చేయకుండా తమకు నచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలను, అర్హత లేని వారిని తమ ఆఫీసులలో కూర్చొని పేర్లు రాసి సంక్షేమ పథకాలు ఇవ్వడం వల్లనే నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందన్నారు.దీంతో ప్రజలంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.ఈ ప్రభుత్వం తమ ఎన్నికల్లో హామీలల్లో భాగంగా పథకాలన్నింటినీ అమలు చేస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.పదేండ్లకాలంలో గ్రామాలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, స్థానికంగా ఉన్న మౌలిక సమస్యలు పరిష్కారం కాక ప్రభుత్వం వైపు ఎప్పుడు ఇస్తారో అని ప్రజలు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ సమీకరించి గ్రామ సభల ద్వారా నిజమైన పేద లబ్దిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. రానున్న కాలంలో పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, మూసీ జల కాలుష్య నివారణ, గ్రామాల లింకు రోడ్ల విషయంలో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం కోసం తగిన ఉద్యమాలు భవిష్యత్‌లో రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరుఎల్లయ్య, పాండాలమైసయ్య, మోటె ఎల్లయ్య, జిట్టా అంజిరెడ్డి, కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

మూడు రోజులకే మూత..

- ప్రారంభమైన కొద్ది రోజులకే సమీకృత మార్కెట్‌కు తాళం
- దుకాణాల కోసం వందలాది టెండర్లు, కేటాయింపు పూర్తి
- రూ.10 వేలు చెల్లించి ఎదురుచూస్తున్న టెండర్‌దారులు
- నిరుపయోగంగానే మార్కెట్
- కూరగాయలు అమ్మలేమని బయటకు వచ్చిన చిరువ్యాపారులు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలో కురగాయలు, చేపలు, చికెన్, మటన్ వ్యాపారాలతో పాటు ఇతర వ్యాపారాలు ఒకో చోట కొనసాగేలా జర్మనీ టెక్నాలజీతో జీ ప్లస్ వన్ సమీకృత మార్కెట్ భవనం నిర్మించారు.ఈ ఏడాది ఆగష్టు 20 అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఖాళీ ప్రదేశాలలో కూరగాయలు అమ్ముకునేలా ఏర్పాటు చేయగా...గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తులో గదులను మాంసం, చేపల విక్రయ స్టాళ్లు, షాపింగ్ మాల్స్ కలిపి 300 దుకాణాలు ఏర్పాటుకు చేయాలనుకున్నారు.సెప్టెంబర్‌లో కూరగాయల వ్యాపారులను మార్కెట్‌లోనికి తరలించారు. ఇందుకు అనుగుణంగా టెండర్‌లను పిలిచి గదులను కేటాయించారు.కానీ వారం రోజులతే తమ వ్యాపారులు సాగడం లేదని కూరగాయల వ్యాపారులు రోడ్డుపైకి వచ్చారు.ఈలోగా ఎన్నికల రావడంతో రాజకీయ ప్రయోజనం దృష్ట్యా ఎవ్వరూ పట్టించుకోదు. అయితే టెండర్లు వేసి రెండు నెలలు గడుస్తుండడం, ప్రస్తుతం మార్కెట్‌కు తాళం వేసి ఉండడంతో ఇది ఉపయోగంకి వచ్చేనా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనం ఆశించిన మేర సద్వినియోగం కావడం లేదు. పట్టణంలోని పాత వ్యవసాయమార్కెట్‌తో పాటు పక్కనే ఉన్న రోడ్డుపై చాలా ఏళ్లపాటు కూరగాయలు, మాంసం దుకాణాల మార్కెట్ నిర్వహిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరేండ్ల కింద పాత వ్యవసాయ మార్కెట్‌లో సమీకృత మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.వ్యవసాయ ఉత్పత్తుల రైతుల మార్కెట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం ఆసియాలోనే ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డుగా, దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ మార్కెట్ యార్డు అని చెపుతూ రూ. 30 కోట్ల రూపాయలతో 6 ఎకరాల విస్తీర్ణంలో 5 బ్లాకుల్లో 300 కంటే ఎక్కువ దుకాణాలు నిర్మించారు. దుకాణాలతోపాటు, రైతుల కోసమే ప్రత్యేకంగా ఒక బ్యాంకు, సమావేశ మందిరం (బాంక్వెట్ హాల్), నిర్వహణ కార్యాలయం (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్), ఏటీఎం కేంద్రం ఏర్పాటు చేసేలా నిర్మాణం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో 165 కమర్షియల్ షాపులతో పాటు వివిధ వ్యాపారులకు అనుగుణంగా ఫ్లాట్ ఫామ్స్ ఏర్పాటు చేశారు.నిర్మాణ లోపంతో.సమీకృత మార్కెట్ చూడటానికి ప్రపంచా స్థాయి ఉన్న చిరు వ్యాపారాలు అయినటువంటి కూరగయలు, చేపలు, మాసం దుకాణాల నిర్వహణకు అనుగుణంగా లేదనే ఆరోపణలు ఉన్నాయి. కూరగాయల వ్యాపారుల అందురు ఒకే చోటకు రావడంతో తమ వ్యాపారులు సాగడం లేదని వారం రోజుల్లో వ్యాపారులు బయటకు రావడమే ఇందుకు నిదర్శణం.ఓపేన్ ప్లేస్‌లో తక్కువ ఖర్చుతో వేర్వేరుగా షెడ్‌లను నిర్మించి ఉంటే తమ వ్యాపారులు ఎప్పటిలాగే సాగేవని వారు అంటున్నారు.టెండర్ దారులు పరిస్థితి ఏంటంటే సమీకృత మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సుమారు 300 దుకాణాలకు సెప్టెంబర్‌లో టెండర్ పిలిచారు. కూరగాయల వ్యాపారులు సమీకృత మార్కెట్‌కు వెళ్లడం, అక్కడ సందడిగా ఉండడంతో తమ వ్యాపారులు సాగుతాయని ఆశించిన వ్యాపారులు రూ.10 వేలు చెల్లించి టెండర్‌లో పాల్గొని దుకాణాలను దక్కించుకున్నారు.టెండర్ దారులు రెండునెలల్లో రూ.20 వేలు అడ్వాన్స్ చెల్లించి మార్కెట్‌లోకి వెళ్లాలని మున్సిపల్ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు.కాగా కూరగాయల వ్యాపారులు అందులోనుంచి బయట రావడంతో మార్కెట్ బోసిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌కు తాళం వేసి ఉన్నది. దీంతో అడ్వాన్స్ చెల్లించాలా...టెండర్ రద్దు చేస్తారా తెలియని స్థితిలో వ్యాపారులు ఉన్నారు.



కార్మిక శాఖను సమీక్షించాలి

- 73 షెడ్యూల్ పరిశ్రమలు కనీస వేతనాలు అమలు చేయాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



రాష్ట్రంలో వెంటనే కార్మిక శాఖను సమీక్షించి ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేసి కార్మిక హక్కుల రక్షణకు చర్యలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం సిఐటియు నలగొండ జిల్లా విస్తృతస్థాయి సమావేశం దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖ సమీక్షించి కాళీ గా ఉన్న అధికారుల పోస్టులు భర్తీ చేసి కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మిక హక్కుల రక్షణ, సంక్షేమ పథకాల అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 75 షెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనాల జీవోలు వెంటనే విడుదల చేయాలని కోరారు. హమాలీలకు ,ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, మిషన్ భగీరథ,వీఓఏ తదితర స్కీముల కార్మికులను, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, గౌరవ వేతనం, పారితోషకాల విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం నిర్ణయించాలని, వివిధ రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, 50 సంవత్సరాల నుండి కార్మికులకు 6000 పెన్షన్ తదితర సౌకర్యాల కల్పన చేపట్టాలని కోరారు. ఉచిత బస్సు పథకం ద్వారా ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బి కార్ మల్లేష్, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ప్రమీల, వెంకటయ్య, ఏర్పుల యాదయ్య కానుగు లింగస్వామి, పింజర్ల సైదులు ఒంటెపాక వెంకటేశ్వర్లు తిరుపతి రామ్మూర్తి భూలక్ష్మి విజయలక్ష్మి అద్దంకి నరసింహ సైదాచారి సత్యనారాయణ సుధీర్ కరీమున్నీసా బేగం రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడే 'దురస్తు' పుస్తకావిష్కరణ సభ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దశాబ్ద కాలంగా ప్రతి సంవత్సరం వెలువరిస్తున్న తెలంగాణ కథా సంకలనం ' దురస్తు ' ఆవిష్కరణ సభ నేడు ఉదయం 10 గంటలకు స్థానిక నాగార్జున కళాశాలలో జరగనుందని నల్లగొండ కథా పాఠశాల కన్వీనర్ పెరుమాళ్ళ ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ వెల్దండి శ్రీధర్ సంపాదకత్వంలో వెలువడిన ఈ కథా సంకలనాన్ని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్లగొండకు చెందిన ప్రముఖ కథారచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి తో పాటు పగడాల నాగేందర్, సాగర్ల సత్తయ్య, ఉప్పల పద్మ తదితరులు పాల్గొననున్నారని, కవులు సాహిత్య అభిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో పట్టణ పేద క్రైస్తవులకు ప్రభుత్వం సఫరా చేసిన దుస్తులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వెయ్యి మంది పేద క్రైస్తవులకు ప్రభుత్వం దుస్తులు పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయి గౌడ, జడ్పిటిసి కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపీపీ మల్లెలరాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్,సిసిఓసి కమిటీ ప్రెసిడెంట్ జోసఫ్ రాజు, టౌన్ కమిటీ సెక్రటరీ సురేష్ ప్రభుదాస్ పాల్బారి, దానియేలు ఆమోస్ అబ్రహం, యోషయా, కౌన్సిలర్లు సామినేని ప్రమీల, గంధం యాదగిరి షాబుద్దీన్, ప్రసన్న కోటిరెడ్డి, కక్రీ శివ సుబ్బారావు, కమదన చంద్రరావు లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా కిష్టయ్య, అక్కయ్య

నవతెలంగాణ-నేరేడుచర్ల

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల లోని అంజలి స్కూల్లో శుక్రవారం సాయంత్రం జరిగిన మండల మహాసభలో నేరేడుచర్ల యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా వై.కృష్ణయ్య, బి. అక్కయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శులు ఆర్. దామోదర్ రెడ్డి ,ఆర్ రవీందర్ రెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ సాంబయ్య, జిల్లా ఓట్ కమిటీ సభ్యులు బండ సైదులునాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జిలకర రామస్వామి, నాగేండ్ల నర్సింహారావు, బియ్యాల వెంకట నర్సయ్య, గోనె రామారావు తదితరులు పాల్గొన్నారు.





సమగ్ర వ్యవసాయ విధానంతో అధికలాభాలు



నవతెలంగాణ-గరిడేపల్లి

సమగ్ర వ్యవసాయ విధానంతో అధిక లాభాలు పొందవచ్చునని అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం డా.ఎం. మల్లారెడ్డి అన్నారు. శనివారం జాతీయ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందరూ కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ వాణిజ్య పంటలు వేసుకునట్లైతే అధిక ఆదాయం పొందే ఆస్కారం ఉంటుందని అన్నారు. హానికరమైన పురుగు మందులను తక్కువగా పిచికారి చేసినట్లైతే పర్యావరణంలోని మిత్ర పురుగులను కాపాడుకోవచ్చునని అన్నారు. కేవీకే లో రైతుల కోసం చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి ప్రత్తిలో వచ్చిన నూతన విధనమైన అధిక సాంద్రత పద్దతి గురించి కెవికె ఇంచార్జి ప్రోగ్రాం డైరెక్టర్ డి.నరేష్ తెలిపారు. అదేవిధంగా ప్రత్తిలో అధిక సాంద్రత పద్దతి, తద్వారా రైతులకు కలిగే ఉపయోగాల గురించి తెలిపారు.కేవీకే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి రైతులకు కెవికె సెక్రెటరీ ఎం. స్నేహాలత తెలిపారు. వరిలో కలుపు నివారణకు ఉపయోగించ వలసిన నూతన కలుపు మందుల గురించి వీడ్ సైన్స్ , ప్రిన్సిపల్ సైంటిస్ట్ పద్మజ తెలిపారు. తదుపరి అధిక సాంద్రత పద్దతి ద్వారా ప్రత్తి సాగు చేసిన రైతులు వారి యొక్క అనుభవాలను కార్యక్రమంలో పాల్గొన్న రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కంపసాగర్ కేవికే శాస్త్రవేత్త డా వి.శ్రీధర్, సెరికల్చర్ ఏడి యస్. వీర కుమార్ ,కెవికె శాస్త్రవేత్తలు సి.హెచ్. నరేశ్, డి ఆదర్శ్, ఏ కిరణ్, డా టీ. మాధురి, యస్ సుగంధి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ నరేష్, దేశి ఫెసిలిటేటర్ పి. శంకర్రావు, మల్లారెడ్డి యూనివర్సిటీ ఉద్యానవన శాస్త్రవేత్త డా ఏ మనోహర్ రావు,మల్లారెడ్డి యూనివర్సిటీ శాస్త్రవేత్త డా ఎ .శివశంకర్, లయోల అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా వి. గోగిరెడ్డి,రాశి సీడ్స్ రీజినల్ మేనేజర్ ప్రదీప్, వివిధ కంపెనీల నుంచి విచ్చేసిన అధికారులు,రైతు సోదరులు,మల్లారెడ్డి యూనివర్సిటీ, లయోలా అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

పదవులు ఎవరికి శాశ్వతం కాదు

- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పదవులు ఎవరికి శాశ్వతం కాదని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదవులు ఎవరికి శాశ్వతం కాదని అధికారంలో మనం ఎంత అభివృద్ధి చేశామో ముఖ్యమని ఆయన అన్నారు. బిఆర్ఎస్ అధికారం రాకముందు పల్లెలు, పట్టణాలు ఎలా ఉన్నాయో బిఆర్ఎస్ హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో అధికారులే సాక్ష్యమని అన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి కొనసాగించేందుకు పూర్తిగా మద్దతు తెలుపుతామని, అవసరమైతే పోరాటాలకు కూడా సిద్ధమని ఆయన అన్నారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించగా గ్రామాల్లోని సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని అనంతారం గ్రామ ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, లింగాల గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న మిషన్ భగీరథ పైపుల కోసం తీసిన గుంతలు పుడ్చలేదని, అదేవిధంగా అక్రమాలకు పాల్పడిన విఓఏల నుండి డబ్బు రికవరీ చేయలేదని సభదృష్టికి తీసుకొని వచ్చారు. కాగా వారం రోజులలో గుంతలు పూడ్చి వేస్తామని, డబ్బును రికవరీ చేస్తామని అధికారులు తెలిపారు. విద్యుత్ సమస్య మండలంలోని మహ్మదాపురం గ్రామంలో ఉందని ఎంపీటీసీ పవన్ తెలుపగా పరిష్కరిస్తామని సంబంధిత అధికారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పిటీసి మామిడి అనితఅంజయ్య, పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, తహశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, అన్ని శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

'మిర్చి రైతులను ఆదుకోవాలి'

నవతెలంగాణ-చింతలపాలెం

ఫాను దెబ్బకు పూర్తిగా నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని హుజూర్నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో గౌరవనీయులైన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారిని చింతలపాలెం మండల రైతులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ తుఫాను దెబ్బకు పూర్తిగా నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర మంత్రివర్యులని బాధిత రైతుల తరపున కోరడం జరిగిందని, మంత్రిగారు పూర్తిగా నష్టపోయిన మిరప తోట ఫోటోలు చూసి సానుకూలంగా స్పందించడం జరిగిందని, వారి పీఏ ప్రసాద్ గారికి ఫైల్ ఇవ్వడం జరిగిందని, మంత్రిగారు కూడా చాలా ఓపిగ్గా రైతుల సమస్యలు, శివగంగ లిఫ్ట్ సమస్యలను వినడం జరిగిందని, వారికి రైతులందరూ అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు, శివగంగా రైతులు మోర్తాల నాగిరెడ్డి, రైతు జేఏసీ అధ్యక్షులు కర్నాటి విజయలక్ష్మి, పల్ల శ్రీనివాస్, మల్రెడ్డి సైదిరెడ్డి, సంజీవరెడ్డి, వెంకన్న, సైదులు, కొండలు, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, మునగ కాశయ్య, రమేష్ రెడ్డి, కోటిరెడ్డి, నరసింహారావు, తదితర రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ గ్రీవెన్స్‌డేలో 28 దరఖాస్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల కేంద్రంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నందు శనివారం ఉదయం గం.8 నుండి మధ్యాహ్నం గం.2 వరకు విద్యుత్ అధికారులు జిల్లా ఎస్ఈ పాల్ రాజ్,అనంతగిరి ఏఈ కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ గ్రీవెన్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు గ్రామాలకు సంబంధించిన సమస్యలపై మండల వ్యాప్తంగా 28 దరఖాస్తులు అందాయని,నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు గ్రామ విద్యుత్ సమస్యలపై దరఖాస్తును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానంగా ఉన్నత పాఠశాలను ఆనుకొని గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వల్ల అనేక ప్రమాదాలు పొంచి



ఉన్నాయని వారి పేర్కొన్నారు. అనేక పర్యాయాలు పాలకులు,అధికారులు ఉన్నప్పటికీ స్పందించలేకపోయారని వారు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించి స్కూల్ పిల్లలకు,గ్రామస్తులకు న్యాయం చేయాలని దరఖాస్తులో పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు,లైన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఉమా,నలమాద హరీష్,లైన్మెన్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు మంజూరు చేసిన దుస్తులను శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు దుస్తులను ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా ఎంతో గొప్ప పవిత్రమైన మతంగా క్రిస్టియన్ మతాన్ని గుర్తించబడుతుందన్నారు. క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రేమతో దయా హృదయంతో భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల మాదిరిగానే క్రైస్తవ మతాన్ని కూడా ప్రత్యేకంగా గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రైస్తవులకు కానుకలుగా దుస్తులను పంపిణీ చేయాలని నిర్ణయించారని తెలిపారు.ఈ సందర్భంగా సుమారు 1000 మంది క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రేమ విందుకోసం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయలను అధికారులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, తిరుమలగిరి ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, అర్వపల్లి ఎంపీపీ మన్నెరేణుక, లక్ష్మీనర్సయ్యయాదవ్ పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల



మండలపరిధిలోని ఎంజీనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేతండాలో యువతకు క్రికెట్ కిట్‌ను ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రత్నావత్ నాగరాజు అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రత్నావత్ వీరన్న, ఎంజీనగర్ యూత్ అధ్యక్షులు దోన్వాన్ శ్రీనివాస్‌నాయక్ , సీనియర్ నాయకులు నాగరాజు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలు దుకాణాలలో నగదు, బైకు అపహరణ

నవతెలంగాణ-నూతనకల్

పల్సర్ బైక్‌తో పాటు పలు దుకాణాలలో నగదును గుర్తుతెలియని దుండగులు అపహరించిన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్‌లో గల ఏ టు జెడ్ కిరాణా దుకాణం ముందు పార్క్ చేసిన టీఎస్ 26 జి 7675 నెంబరు గల పల్సర్ ద్విచక్ర వాహనాన్ని,అనంతుల మహేష్‌కు చెందిన ఏబీఎస్ మొబైల్‌షాపులో గల 60 వేల రూపాయల నగదును,నెంబర్- 1 కిరాణా దుకాణంలో కొంత నగదును,కూరగాయల దుకాణంలో, ఎ-1 కిరాణా దుకాణంలో, మధురమ హాస్పిటల్ కు చెందిన మెడికల్ షాపులో, శ్రీ వెంకటేశ్వర వైన్స్ నందు గల ఫుడ్ కోర్టులో కొంత నగదులను ఆ దుకాణాల షట్టర్లను పగులగొట్టి అపహరించారు.పల్సర్ బైక్ యజమాని తాజీద్ బాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ నరేష్ తెలిపారు.కాగా సంఘటనా స్థలాలను క్లూస్ టీం, తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి పరిశీలించి ఫింగర్ ప్రింట్లను సేకరించారు.

చిట్టీల వ్యాపారి రూ.6 కోట్ల ఘరానా మోసం

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
- లబోదిబోమంటున్న చిట్టి సభ్యులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఓచిట్టీల వ్యాపారి చిట్టి సభ్యులకు ఆరు కోట్ల రూపాయలు ఘరానా మోసం చేసి ఉడయించిన సంఘటన పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రంగా థియేటర్ పక్క సందులో నివాసం ఉంటున్న వ్యాపారి చిన్నాచితక గ్రూపులతో 300 మంది సభ్యులను చేర్చుకున్నాడు. చిట్టిల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉన్నట్టు నమ్మ పలికాడు కాగా రెండు రోజుల నుండి చిట్టి ల వ్యాపారి కనిపించకపోవడంతో పాటు ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో చిట్టిలు కట్టిన వారు లబోదిబోమంటున్నారు. ఇటీవల సదరు వ్యాపారి పట్టణంలో ఉన్న తన ఇండ్లను కూడా అమ్మినట్లు సమాచారం మోసం చేయాలనే ఉద్దేశంతోనే ఇండ్లు అమ్మి సొమ్ము మూట కట్టుకొని జండా లేపాడని జనం చెబుతున్నారు. ఆరు కోట్ల పెద్ద మొత్తం తో ఉడయించడం తో కోదాడలో ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది.

నేడు సమీక్షా సమావేశాలలో పాల్గొననున్న మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పలు శాఖల అధికారులతో నేడు నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. 2 గంటల నుండి 4 గంటల వరకు పౌరసరఫరాలు, విద్య, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం జరగనుంది. 4 గంటల నుండి 6 గంటల వరకు వైద్య ఆరోగ్యశాఖ, శాంతి భద్రతలు, పరిశ్రమల శాఖల అధికారులతో, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు మున్సిపల్, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహించనున్నారు. సమీక్షా సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్ను ఆదేశించారు.

'కులగణనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-చిలుకూరు

కుల గణన కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% పెంచాలని రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతారని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు పరచాలని బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిగా ప్రభుత్వం భరించాలని ఆయన కోరారు.

పేద క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం నుండి దుస్తులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఆర్ఎస్ఆర్ కాలనీలో ఉన్న చర్చిలో పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం నుండి వచ్చిన దుస్తులను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలైన క్రిస్టియన్స్ గుర్తించి దుస్తులను అందించడం వలన ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు మండల డి టి ఎస్ కరుణశ్రీ సర్పంచ్ కోడారు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె సోందు మియా దొంతగాని నరసింహారావు బెల్లంకొండ నాగయ్య పాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని జామల తండాకు చెందిన గిరిజన రైతు భూక్య కృష్ణ (37) పొలంలో మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోటర్ ఆన్ చేస్తుండగా షాక్ కొట్టడాంతో 108 లో హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తేపిదన్నారు.



జగదీశ్‌రెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిస్తాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

గత కేసీఆర్ ప్రభుత్వం,మాజీమంత్రి మంత్రి జగదీశ్‌రెడ్డి అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకుంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణ అద్భుతమని గ్లోబల్ ప్రచారంతో మోసం చేశారని విమర్శించారు.రాష్ట్ర ఆదాయంలో 34 శాతం అప్పులకు 35శాతం జీతభత్యాలకే పోతుందని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన ఆరు రోజులకే ఆరు గ్యారెంటీలు ఏమైనాయని కేటీఆర్ ప్రశ్నించడం తగదన్నారు.పదేళ్ళకు ముందు 33 రోజులకు సరి పోయిన మిగులు నిధులు ఉంటే నేడు 3 రోజులకు సరిపోయే నిధులు కూడా లేవని దీనికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన అని విమర్శించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు కాంట్రాక్టర్లకు 40,000 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు.అయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతారని స్పష్టం చేశారు.7 లక్షల కోట్ల అప్పులు ఉన్న ఆరు గ్యారంటీగా కచ్చితంగా అమలు జరుగుతాయని తెలిపారు.ఈనెల 28 నుంచి గ్రామసభలు ఏర్పాటు చేసి రేషన్ కార్డులు పెన్షన్లు ఇస్తామన్నారు.ప్రజావాణికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని ప్రతిరోజు 20వేల దరఖాస్తులు వస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా వైద్యంలో విధ్వంసం జరిగిందని పేర్కొన్నారు. జాతీయంగా సగటున ఏడు శాతం విద్యకు 5 శాతం వైద్యానికి ఖర్చు చేయాల్సి ఉన్న తెలంగాణలో అది జరగలేదన్నారు.అప్పులు తెచ్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమై దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వేల కోట్లలో దోపిడీ జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో తొమ్మిదిన్నర ఏళ్లలో జరిగిన అన్ని అవకతవతలపై విచారణ జరిపించి బాధ్యులైన నాయకులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా,గోదాల రంగారెడ్డి, కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న,స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు రూ.30 లక్షలకు కుచ్చుటోపి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓ మహిళ పొదుపు సంఘాలు ఇచ్చిన నగదును బ్యాంకులో జమ చేయకుండా బాధితులకు రూ 30 లక్షలకు కుచ్చుటోపీ పెట్టిన సంఘటన మండల పరిధిలోని నల్లబండగూడెంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఓ మహిళ బ్యాంక్ మిత్రగా పనిచేసింది. ఐదు పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్న 50 మందికి పట్టణంలోని మూడు బ్యాంకుల ద్వారా రూ.50 లక్షల రుణం వచ్చేలా దగ్గరుండి పని చేయించింది. అందులోని రూ.10 లక్షల నగదును కొన్ని కారణాలు చెప్పి తన వద్దే ఉంచుకొని మిగిలిన రూ.40 లక్షలు సభ్యులకు పంపిణీ చేసింది. దీనికి సంబంధించి 50 మంది సభ్యులు నెలకు రూ.4 వేల చొప్పున 21 నెలలుగా అసలుతో పాటు వడ్డీని ఆమెకే అందించి బ్యాంకులో జమ చేయాలని ఇచ్చేవారు. కానీ ప్రతినెలా బ్యాంకుకు చెల్లించే రుణంలో సగం నగదును సొంత ఖర్చులకు ఉపయోగించినట్లు బాధితులు. తెలిపారు. దీంతో బాధితులు చెల్లించిన రుణం రూ.20 లక్షలతో పాటు సదరు మహిళ వద్ద ఉన్న రూ.10 లక్షలు మొత్తం రూ.30 లక్షలు కట్టాలని బ్యాంకులు చెప్పడంతో సభ్యులు లబోదిబోమంటున్నారు. నగదు తీసుకున్న మహిళ మృతి చెందడం, వీరి దగ్గర రసీదులు సరిగా లేకపోవడంతో ఏం చేయాలో పాలు పోక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డ జగదీశ్ రెడ్డి

- మాజీమంత్రి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలకు అక్కరకు రాని నిర్మాణాలు చేపట్టి అభివృద్ధి ముసుగులో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అవినీతికి పాల్పడ్డారని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆరోపించారు.శనివారం స్థానిక వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడంబరానికే వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించారని, ఇది ఏ మాత్రం కూడా కూరగాయల వ్యాపారులకు అనుగుణంగా లేదని పేర్కొన్నారు.కనీసం అవగాహనా లేకుండా మార్కెట్‌ను నిర్మించారని ధ్వజమెత్తారు.37 కోట్ల రూపాయలతో నిర్మించిన వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిరుపయోగంగా ఉందని పేరొ క్కన్నారు. ప్రధానంగా ఈ మోడ్రన్ మార్కెట్ నిర్మాణం పైన పటారం లోన లొటారం లెక్క



మెరుగులు దిద్దారని విమర్శించారు.కనీసం వ్యాపారస్తులను సంప్రదించకుండా ఈ మార్కెట్ నిర్మించారని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మార్కెట్ లోపల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన కూరగాయల వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన జగదీశ్‌రెడ్డిపై న్యాయవిచారణ జరిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కౌన్సిలర్ వెలుగు వెంకన్న,శనగాని రాంబాబు గౌడ్, మాణిక్యం, చెంచాల శ్రీనివాస్,ఖమ్రుద్దిన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ర్యాంకర్ కౌశికను అభినందించిన న్యాయవాదులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టులో ఏజీపీగా పనిచేస్తున్న ఉప్పల గోపాలకృష్ణమూర్తి కుమార్తె కౌశిక దేశవ్యాప్తంగా నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ క్యాట్ లో 99.87 పర్సంటేజ్ మార్కులు సాధించినందుకు పట్టణంలోని పలువురు న్యాయ వాదులు ఆమెను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులో అత్యున్నత ప్రతిభ కనబరిచి హుజూర్నగర్ ప్రాంతానికి మంచి పేరు తెచ్చిందని అన్నారు రాబోయే కాలంలో మరిన్ని విజయాలను సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి అధికార ప్రతినిధి కాలువ శ్రీనివాసరావు న్యాయవాదులు నట్టే సత్యనారాయణ అంబటి శ్రీనివాసరెడ్డి చల్ల కృష్ణయ్య రవికుమార్ సిహెచ్ యాదగిరి రమణారెడ్డి నగేష్ రాథోడ్ సురేష్ నాయక్ శంకర్ నాయక్ ఎం అంజయ్య సుంకరి ప్రదీప్తి రేణుక మంత్రి ప్రగడ దీప్తి కోలా రమాదేవి కే సురేష్ లతీఫ్ గోపీనాథ్ పాల్గొన్నారు.



ఎంపీ టికెట్ చెవిటి వెంకన్నయాదవ్‌కే ఇవ్వాలి

నవతెలంగాణ-నాగారం

భువనగిరి ఎంపి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ టికెట్టు చెవిటి వెంకన్న యాదవ్ కే ఇవ్వాలి అని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పసుల అశోక్ కుమార్ అన్నారు శనివారం నాగారం మండల కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల కాలం పార్టీ నిర్మాణం ప్రజా సమస్యల కోసం పోరాడిన బహుజన బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ కు ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఆయనకు భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇచ్చినట్లయితే పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో బీసీ నాయకులు కన్నెబోయిన రాజు లింగమల్లు గంటా నవీన్ షేక్ అక్బర్ బాషా ఉమేష్ వల్లాల భాను తదితరులు పాల్గొన్నారు.

చదువే మనిషికి మూడో కన్ను



నవతెలంగాణ-గుండాల

చదువే మనిషికి మూడో కన్ను అని చదువుతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని సీఆర్‌పీ దేవనబోయిన లింగయ్య అన్నారు. శనివారం ఆయన గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో బడిబయట పిల్లల ఇంటింటి సర్వేలో జనగాం జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం నుంచి వలస వచ్చిన దౌపాటి రామ్ చరణ్‌ను గుర్తించి వారి తల్లిదండ్రులను ఒప్పించి గంగాపురం ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతిలో చేర్పించారు. ఈకార్యక్రమంలో ఆల్వాల శ్రీకాంత్, శేఖర్, గణేష్, పూజ పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రోవ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణంలోని గ్రీన్‌గ్రోవ్ స్కూల్‌లో శనివారం క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని నాటకరూపంలో కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. చిన్నారులు దేవదూతల వేషధారణలో పలువుర్ని అలరించారు. అనంతరం నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలచైర్‌పర్సన్ బండి వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రుర్బాన్ పథకం కింద చౌటుప్పల్‌లో 157 పనులు పూర్తి చేశాం

- కలెక్టర్ హనుమంతు కె.జండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రుర్బన్ పథకం కింద చౌటుప్పల్ క్లస్టర్లో 256 పనులు చేపట్టి 157 పనులను పూర్తి చేశామని కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రుర్బన్ సమీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొని పనులను సమీక్షించారు. చౌటుప్పల్ క్లస్టర్ లో రుర్బన్ క్రింద క్లస్టర్ కమ్యూనిటీ హాళ్లు, షీప్ మార్కెట్ యార్డులు, అర్బన్ లంగ్‌స్పేస్, గ్రామ సంతలు, గ్రామ పంచాయితీ బిల్డింగ్స్, అదనపు తరగతి గదులు, సోలార్ విద్యుత్ ప్యానెల్స్, మహిళా సంఘాలకు సంబంధించి చేనేత మగ్గాల నిర్వహణ, సిల్క్ రీలింగ్ తదితర 157 పనులను పూర్తి చేసి జియోట్యాగింగ్ చేయడం జరిగిందని, వీటికి సంబంధించి పనులు పూర్తి అయినట్లుగా ధృవీకరణ పత్రాలను ఈనెల 31 లోగా సమర్పించాలన్నారు.అదే విధంగా పురోగతిలో వున్న 99 పనులను కూడా ఈనెల 31 లోగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పనులు పూర్తయిన వాటికి పనులు చేపట్టక ముందు, చేపట్టిన తర్వాత జరుగుతున్నప్పుడు 3 రకాల ఫొటోలను పంపాలని తెలిపారు. ముఖ్యంగా పంచాయితీరాజ్ శాఖకు చెందిన పనులు వెనుకబడివున్నాయని, పనులను వెంటనే పూర్తి చేయాలని, రుర్బన్ పనులకు సంబంధించిన 11 శాఖల పనులను అధికారులను పూర్తి చేయాలని ఆదేశించారు. కైతాపూర్ గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి స్థలం సేకరించాలని సంబంధిత ఎంపీడీఓ, పంచాయితీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యుల అక్రమ సస్పెన్షన్ అప్రజాస్వామికం

- ఆలేరులో వామపక్ష,విప్లవ పార్టీల నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పార్లమెంట్‌లో వేసిన పొగబాంబులపై సమగ్రమైన చర్చ జరపాలని, పార్లమెంట్, రాజ్యసభ సమావేశాలలో మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ప్రతిపక్ష పార్టీల పార్లమెంట్ సభ్యులను సస్పెన్షన్ చేయడం అక్రమం, అప్రజాస్వామ్యం అని వామపక్ష, విప్లవ పార్టీల నాయకులు ఆర్. జనార్ధన్, మామిడాల భిక్షపతి పేర్కొన్నారు. 146 మంది పార్లమెంట్, రాజ్యసభ సభ్యులను సస్పెన్స్ చేయడాన్ని ఖండిస్తూ శనివారం ఆలేరు నియోజక వర్గ కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, వామపక్ష సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, విప్లవ పార్టీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్ సమావేశాలలో, దేశ సమస్యలను చర్చించడమనేది రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రజాస్వామిక హక్కు అన్నారు. ఈ హక్కును,స్వేచ్ఛను హరించివేయడంలో భాగమే పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్ అని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో వేసిన పొగ బాంబుల వల్ల ఎలాంటి ప్రమాదం గానీ, హింసాత్మకం కాదని, పొగబాంబులు విసరడం అంటేనే మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి యువత పొగబాంబులను విసిరారని పేర్కొన్నారు.అంతకుముందు ఆలేరు బస్టాండ్ ముందు మోడీ, అమిత్‌షాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శులు బేజాడికుమార్,ఇక్కిరి సహదేవ్,సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్,ఆయా పార్టీల నాయకులు కల్లెపు అడవయ్య,ఇక్కిరికుమార్,కుర్మిండ్ల బాబు, సూదగాని సత్యరాజయ్య,గడ్డం మంకయ్య,నేరేడు స్వామి,వంగాల నర్సింహారెడ్డి,నమిలే అంజి బాబు,కొరుటూరి కిష్టయ్య,మొరిగాడి అజయ్,కొమ్మిడి గోపాల్‌రెడ్డి, మార్కోడు సిద్దేశ్వర్, గ్యాదపాక కిష్టయ్య,చెన్న రాజేష్,గిరిబోయినస్వామి, మామిడాల బాలమల్లేష్, పంజాల మురళి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట...



ఆలేరులో..

రామన్నపేట :భారత పార్లమెంట్‌పై జరిగిన దాడిపై వివరణ కోరిన ప్రతిపక్ష 146 మంది పార్లమెంట్‌సభ్యులను బీజేపీ ప్రభుత్వం సస్పెండ్ చేయడం ఆ పార్టీ నియంతృత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య విమర్శించారు. స్థానిక సుభాష్ సెంటర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యానర్‌తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి, మండల నాయకులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్, గంటేపాక శివ కుమార్, ఎర్ర కాటమయ్య, బావండ్లపల్లి సత్యం, మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, దోమలపల్లి నర్సింహ్మా, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఉదయం 6:42 నిమిషములకు ఉత్తర ద్వారం గుండా పుణ్య దంపతులు భక్తులు మంగళహారతులతో ఆలయంలోకి ప్రవేశించి దేవత మూర్తుల దర్శనం చేసుకున్నారు. ప్రసాద దాత నంగునూరు సత్యనారాయణ జగదాంబ దంపతుల కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదిన విశిష్టతను ఉత్తర ద్వారా దర్శనం దేవత మూర్తుల దర్శనం ప్రాశస్త్యాన్ని ఆలయ అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో .నంగునూరు రాజు, మార్త జగదీశ్వర్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, బీర్రు సుదర్శన్, రాపోలు రామచంద్రారెడ్డి, పెద్ది సంతోష్ కుమార్, బెజగం చంద్రశేఖర్, సట్టు తిరుమలేశ, నమిల కేదారి , నాళ్ల శేఖర్, పుల్లంగారి సిద్దయ్య జడల ప్రవీణ్ కుమార్, గంగిశెట్టి రాజు సంతోష్, బిజిగం సత్యనారాయణ, ఆడేపు రాజు ఆడేపు రమాదేవి, బుడుమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఇమ్మడి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, బుడుమ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గీత జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-రాజపేట



మండల కేంద్రమైన రాజపేటలో శనివారం గీతా జయంతి ఉత్సవాలు జరిగాయి. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మూడవ విడత 17వ, సారి ఈ కార్యక్రమాలను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడి ప్రతిష్ఠమూర్తికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్ఛారణలతో నిర్వహించారు. బీర్రు సుదర్శన్ బల్ల దామోదర్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మార్త జగదీశ్వర్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, బీర్రు సుదర్శన్, రాపోలు రామచంద్రారెడ్డి, పెద్ది సంతోష్ కుమార్, బెజగం చంద్రశేఖర్, సట్టు తిరుమలేశ, నమిల కేదారి , నాళ్ల శేఖర్, పుల్లంగారి సిద్దయ్య, జడల ప్రవీణ్ కుమార్, గంగిశెట్టి రాజు సంతోష్, బిజిగం సత్యనారాయణ, ఆడేపు రాజు ఆడేపు రమాదేవి, బుడుమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఇమ్మడి శ్రీనివాసులు, పుల్లూరు శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, బుడుమ నిశాంత్, ఫొటో స్టూడియో సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్‌రావు, ఎంపీఓ, ఎంఏ సలీం అన్నారు. ఆలేరు మండలం శర్వానాపురం, మంతపురి గ్రామాలలో శనివారం కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరుతూ గ్రామంలో ప్రధానమంత్రి వికాసిత భారత సంకల్పయాత్ర బృందం గ్రామసభలు నిర్వహించారు.2024 క్యాలెండర్‌నుఆవిష్కరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జనవరి 25 తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమక్షంలో వివిధ విభాగాల అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆర్.మీనా, శర్వానాపురం ఉపసర్పంచ్ గడ్డమీదనరేష్, ఏపీజీవీబీ, ఆంధ్రాబ్యాంకు మేనేజర్లు రామకృష్ణ, రమణకుమార్, ఆరోగ్య మిత్ర, మొగలగాని కాటమయ్య, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

దివ్యబాల విద్యాలయంలో సెమి క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామ శివారులోని దివ్యబాల విద్యాలయంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మెన్ రెవ ఫాకాట రాజులు హాజరై, యేసు జననం విశ్వమానవాళికి త్యాగం, దయ, కరుణను నేర్పిందన్నారు.ఆయన దీవెనలు పాఠశాల విద్యార్థులకు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.పాఠశాల కరస్పాండెంట్ కాటచిన్నప్ప మాట్లాడుతూ దివ్యబాల పాఠశాల వసతులు, పేద పిల్లల చదువులకు అన్నింటికి ఫ్రా రాజులుగారి కృష్ణ త్యాగం, సేవకు ప్రతిరూపాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు జననం గురించిన నాటకం చూపరులను అలరించాయి. అదేవిధంగా విద్యార్థులు సాం స్కృతిక కార్యక్రము వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరికే హాస్టల్ ఇన్‌చార్జి శారమ్మ, ఉపాధ్యాయులు శౌరీప ప్రభాకర్ శ్రీనివాస్, సుందరి, నరేశ్, మరియదాస్, కుమార్, మోస్తే, రాము జాతి లు పాల్గొన్నారు.

'శాంతినికేతన్'లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పట్టణకేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేరీ క్రిస్మస్ కేకు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు.పాఠశాల కరస్పాండెంట్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల తిరుమలరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పండుగ వాతావరణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడంతో సంతోషకరమన్నారు. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన పాటలు సంస్కృతి కార్యక్రమాలు చూపరులను క్రిస్మస్ శాంటాక్లాస్ ఏంజెల్స్ వేషధారణతో విద్యార్థులు కానుకలను ఇచ్చి ఆదరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల సిహెచ్ సుధా,లలిత, రవళి, సునీత శారద, సంధ్య అంకిత, మౌనిక పాల్గొన్నారు.

ఆది మహావిష్ణువు దేవాలయంలో ఘనంగా కళ్యాణం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో శ్రీ ఆది మహావి ష్ణువు దేవాలయంలో స్వామి వారి కల్యాణం చైర్మెన్ వరకాంతం జంగారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు బొమ్మ భిక్షం, కార్యదర్శి గట్టు సుధాకర్,కోశాధికారి కోయిగూర బాబు, దేవాలయ కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,యాదగిరి,రంగారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

మానవ జీవనానికి భగవద్గీత దిక్సూచి

నవతెలంగాణ-చౌటుప్పల్

మానవ జీవనానికి భగవద్గీత దిక్సూచిలాంటిదని సాహిత్య ఆధ్యాత్మిక వేత్త బడుగు శ్రీరాములు అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో భగవద్గీగత జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మణిమాల అధ్యక్షత వహించారు.అనంతరం శ్రీరాములు మాట్లాడారు.మానవ పరిపూర్ణ వికాసానికి భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందన్నారు.150 మంది విద్యార్థినులకు భగవద్గీత గ్రంథాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఎస్ విజి, చైర్మెన్ పాలకుర్ల మురళీగౌడ్, ఉపాధ్యాయులు గీత పాల్గొన్నారు.

ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-రాజాపేట

రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత రిటైర్డ్ ఎంఈఓ, సీనియర్ సిటిజన్ ఫోరం రాజపేట మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్ శనివారం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జన్మదినం సందర్భంగా ఆయన ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయానికి విరాళ మందచేసి దాతృత్వం చాటుకున్నారు.ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్‌శర్మ బల్ల దామోదర్ దంపతులకు వేద ఆశీర్వచనమంద చేసి సత్కరించారు.పలువురు సోషల్ మీడియా ద్వారా నేరుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక రామ్‌నగర్‌లో కొలువైన గోవింద క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ గోదా రంగనాథ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బి నరేష్ , నాయిని కృష్ణ రెడ్డి, పొద్దటూరి నాగేందర్, సరగడ్డ వెంకటేశ్వర్లు, 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ , పైలకల సతీష్ రెడ్డి, పాల్గొన్నారు.**అయ్యప్ప స్వామి దేవాలయంలో..**వై శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్‌లో ఆలయ నిత్య అర్చకులు నరేందర్ శర్మ ఆధ్వర్యంలో వైకుంఠఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి విష్ణుమూర్తి సమేతంగా వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించబడినది.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు కార్యదర్శి దిడ్డిసత్యం, ట్రెజరర్ శ్యాంఘటాని, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చామ రవీందర్, చింత రవి, చీకటి మల్ల రాములు, ఉపేష్ చారి, ఏంకోజీలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన గ్యాదపాక యాదగిరి, మహమ్మద్ బీజాని, శివరాత్రి ఎల్లమ్మ కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి శనివారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గాజుల లావణ్య వెంకటేష్, గాజుల దశరథ, కోటగిరి చందు, గాజుల వెంకటేశ్. శ్రీను, గాజుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి సందర్భంగా ఆలేరు పట్టణంలో శనివారం శ్రీ గోదా దేవి లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయంలో స్వామివారు ఉత్తరద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ఉత్తర దర్శనం భక్తులకు మహాద్భుతంగా జరిగింది. అర్చక బృందం వేదమంత్ర పఠనాలతో సాంబ్రాణి పోగలతో మండపం చుట్టూ విద్యుత్ అలంకరణతో, మెరుపులు మెరిసిపోయాయి, స్వామివారు గుడి చుట్టూ పూల అలంకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, భక్తులు భక్తిశ్రద్ధలతో, దర్శన సమయంలో జై రంగనాథ జై గోదాదేవి లక్ష్మీదేవి సాయి తరంగనాథ అని నినాదాలు చేశారు. బనాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషగిరి, వరదరాజులు, ఆలయ కమిటీ చైర్మన్ మొర్తాల గోపిరెడ్డి,అయ్యప్ప, శివ స్వాములు, మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరిలో క్రిస్మస్ సంబురాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ, మండల క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, ఆర్డీవో, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూర్ బీరు మల్లయ్య, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మండల అధ్యక్షులు ఎలిమినేటికృష్ణారెడ్డి, ఎంపీటీసీ పాశం శివానంద్, శౌరయ్య స్వాండ్లీ ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ వెంటనే చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



రైతులరుణమాఫీని వెంటనే చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రాక్యల శ్రీశైలం డిమాండ్ చేశారు. మండలంలోని తూముకుంట గ్రామంలో శనివారం పార్టీ సమావేశం ఏలూరు నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలిని రైతులు బ్యాంకులలో తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీచేసి రైతులను ఆదుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూతన కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని విస్మరించారన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరి పోచయ్య నాగరాణి, చంద్రయ్య భారతమ్మ ,లక్ష్మి రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నారం ఎంపీటీసీ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ ఏనుగు పుష్ప వెంకట్‌రెడ్డి శనివారం



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ సుధాకర్‌రెడ్డి, కుంకుడు పాముల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమ క్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పుష్ప వెంకట్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, ఎంపీటీసీలు ఎం.డి రేహాన్, మాదూరి జ్యోతి రామచంద్రరావు, సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎం.డి అక్రమ్, కూనూరు కృష్ణగౌడ్, ఎర్రశేఖర్ పాల్గొన్నారు.

పూర్ణగిరిలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నమత్‌పల్లి గ్రామంలో శ్రీ సుదర్శనలక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో వైకుంఠఏకాదశి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన సతీమణి బీర్ల అనితతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయనకు శ్రీలక్ష్మినరసింహస్వామి ఉపాసనకులు బత్తినిరాములు, ఆలయ పూజారి పవన్‌కుమార్‌శర్మ, గ్రామ సర్పంచ్ ఎల్లాంల శాలిని జంగయ్యయాదవ్ ప్రత్యేకంగా ఆహ్వానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నమాత్‌పల్లిగ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్‌గౌడ్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, గోర్ల వైకుంఠం, బత్తిని వెంకటేష్, జంగారెడ్డి, చుక్క స్వామి, కొండల్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జామియా మజీద్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలో జామియా మజీద్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శనివారం సర్వసభ్య కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడుగా ఎండి అజ్మత్ పాషా ,ఉపాధ్యక్షులుగా ఎండి బద్రుద్దీన్,ఎండి మహమ్మద్‌పాషా, జనరల్ సెక్రెటరీగా ఎండి రఫీ ,కోశాధికారి ఎండి సలీం, సెక్రెటరీ ఎండి అప్సర్,ఎండి మహమూద్, ఎండి చాంద్‌పాషా,ఎండి మక్బూల్, సలహాదారులుగా ఎండి సలీం ,ఎండి మహమూద్, సభ్యులు ఎండి.రహమత్, ఎండి యాసిన్, ఎండి.ఫిరోజ్,ఎండి.సాదిక్, ఎండి యాకూబ్, ఎండి.ఖలీల్, ఎండి.నజీర్, ఎండి సాజిద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీకి ముస్లిం మైనార్టీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు ఏం డి జేనుద్దీన్,ఎంఏ ఎజాజ్, ఎండి బాబా, మైనార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం డిసెంబర్ 24, 2023 www.navatelangana.com

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-చండూరు

భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని డిసెంబర్ 26న మండలంలోని అన్ని గ్రామాలలో జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్స్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిపర్తి రాములు, బరిగేల వెంకటేష్,దోటి వెంకన్న, గంటా రమేష్, జెల్లా శ్రీను, సిహెచ్ ఉషయ్య, పల్లె నరసింహ, గడ్డం నవీన్, శివర్ల లింగస్వామి, పల్లె శంకరయ్య, మాధగోని శ్రీశైలం, కాశమల్ల శ్రీను, దోటి యాదయ్య, కొండ్రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాయ గానసభలో సరయు నృత్య ప్రదర్శన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఠాగూర్ విద్యాలయంలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న పెద్ది సరయు శనివారం హైదరాబాదులోని శ్రీ త్యాగరాజగానసభ ఆడిటోరియంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చింది. సికింద్రాబాద్‌లోని శ్రీ శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ దశమ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా సినీ గీతాలాపన సంగీతం నృత్య ప్రదర్శనలు జరిగాయి. అకాడమీ డైరెక్టర్ చిల్లా శివపార్వతి నేతృత్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిట్యాల కు చెందిన సరయు 'కృష్ణ శబ్దం' గీతం పై కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించింది. చక్కని అభినయనాన్ని ప్రదర్శించిన సరయు ను వీక్షకులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, ప్రముఖ సినీ నేపథ్య గాయని గాయత్రి నారాయణ జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్ రెడ్డి, అకాడమీ ఇన్చార్జులు డి మేఘన, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల రైతులందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మన రైతు బాంధవుడు చౌదరి చరణ్ సింగ్ అని మండల వ్యవసాయాధి కారి సందీప్ అన్నారు. శనివారం మండలం లోని



పెద్దవూరలో..

వ్యవసాయ కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. బారత దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందరీ చట్టం రద్దు అయి కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చిందని అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం ప్రవేశ పెట్టడం జరిగిందని, రైతుల గురించి, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి చరణ్‌సింగ్ చేసిన కృషిని కొనియాడారు. అప్పటినుంచి చరణ్ సింగ్ రైతు బంధుగా పేరుతెచ్చుకున్నారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం. చరణ్‌సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవం ప్రకటించిందని తెలిపారు. చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అనే పేరుతో పిలుస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రామ్, మధుకర్, అంజనేయులు, తనూజా, సీతార వున్నారు.

చిట్యాలటౌన్: జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వట్టిమర్తి గ్రామంలో శనివారం పంటపొలాలను సందర్శించారు. విద్యార్థులు వ్యవసాయ పనుల విధానం గురించి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. పొలాలలో నాట్లు వేస్తున్న కూలీలతో కలిసి విద్యార్థులు నాట్లు వేయడం జరిగింది. వ్యవసాయం చేయడంలో రైతులు రైతు కూలీలు అవలంబిస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు పంటను పండించడంలో అనుభవిస్తున్న కష్టాలను ప్రత్యక్షంగా వీక్షించడం జరిగింది. దేశానికి రైతే వెన్నుముక అన్న సామెతలో ఉన్న అర్థాన్ని క్షేత్ర స్థాయి పర్యటనలో తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను వారికి వివరించారు. విద్యార్థులకు వ్యవసాయ పద్ధతుల గురించి తెలియజేయడం కోసం ప్రత్యక్ష పరిశీలన కోసం వ్యవసాయ క్షేత్రానికి



చిట్యాల టౌన్..

వచ్చిన పాఠశాల యాజమాన్యం, విద్యార్థులను గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ నేత, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్ కుమార్, షమీమున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఊరుమడ్ల గ్రామంలోని రైతువేదికలో..

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో రైతుల దినోత్సవం సీనియర్ మేనేజర్ మహేష్, ఏఈఓ జెల్ల వికాస్ లు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా దేశ్ పాండే ఫౌండేషన్ యొక్క ప్రాముఖ్యతను, రైతులు వ్యవసాయ క్షేత్రంలో చేసుకోవాల్సిన ముఖ్యమైన పనుల గురించి తెలియజేయడం జరిగింది. ఉత్తమ రైతులుగా ఎంపికైన వారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

దేవరకొండ: స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నల్గొండ ఏవో ఓబిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్విటి అసిస్టెంట్ మేనేజర్ పాండు నాయక్, ఆధ్వర్యంలో రైతులను సన్మానించారు. రైతుకి గిట్టుబాటు ధర కలిగించే స్వేచ్ఛ కలిగి ఉన్నప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. మన భారతదేశానికి రైతన్న కి చేయూతనిచ్చి భరోసా కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, చరణ్, గోపాల్, శ్రీధర్, వెంకట్ ,మల్లేష్, రాజకుమార్, వెంకన్న, కలమ్మ చక్రపాణి రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.



పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి

● శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

మాజీ ప్రధానమంత్రి వీవీ నరసింహరావు బహుముఖ ప్రజ్ఞాశాలి, అనేక భాషల్లో అనర్గళంగా మాట్లాడే గొప్ప మేధావి అని, ఆయన రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు ఎనలేని సేవ చేశారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. పి.వి నరసింహారావు వర్ధంతి సందర్భంగా శనివారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి తెలుగువాడి ఖ్యాతిని ప్రపంచ స్థాయికి పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం ,బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతగొని స్వామి గౌడ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, హరికృష్ణ ,మాజీ ఎంపిపి దైదా రజిత రెడ్డి, రామలచ్చయ్య, మునాస వెంకన్న, చిలకరాజు శ్రీనివాస్, కేశవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నోముల పాఠశాలలో ఆర్ట్ గ్యాలరీ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవ పరిణామం, జీవవైవిధ్యం అంశాలతో విద్యార్థుల రూపొందించిన ఆర్ట్ గ్యాలరీ ఎక్సిబిషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కవిత, లక్ష్మి, పద్మ, ఆర్ట్ ఇన్స్ట్రక్టర్ గోపి, వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

క్రిస్మస్ దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలోని రాజపేట తండా ఎబినేజర్ ప్రార్థన మందిరంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఏసుప్రభు అంటేనే శాంతి సమానత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కార్యక్రమానికి వచ్చిన ప్రజా ప్రతినిధులను, అధికారులను శాలువాతో సన్మానించారు. అనంతరం దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, ఆర్ఐ బషీర్, సీనియర్ అసిస్టెంట్ శీను నాయక్, పాస్టర్లు ప్రకాష్, అబ్రహం, జి. ప్రకాష్, కృపాకర్ పాల్గొన్నారు.

చలికి తట్టుకునే రగ్గులు అందించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ



చలి తీవ్రతను తట్టుకునే విధంగా హాస్టల్ విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు, ఇవ్వాలంటూ.. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ లు మాట్లాడుతూ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు ఇవ్వాలన్నారు. ఎస్సీ హాస్టల్ న్యూ అడ్మిషన్ విద్యార్థులకు నోటు పుస్తకాలు దుప్పట్లు ఇవ్వాలని కోరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు దుప్పట్లు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. చలికాలంలో విద్యార్థులు చలికి వణుకుతున్నా ఇప్పటివరకు హాస్టళ్లకు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చలికి తట్టుకునే రగ్గులు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ జిల్లా కమిటీ సభ్యులు జగన్ వీరన్న, మండల కార్యదర్శి మనీ నాయక్, నాయకులు శ్రీకాంత్, దత్తు, జగన్, నాగ, పుష్ప, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధరరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

క్రిస్మస్ సందర్భంగా దుస్తుల పంపిణీ

క్రిస్మస్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దుస్తులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, కౌన్సిలర్ గాజుల సుకన్య తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొన్నారు.

రోడ్ల సమస్యలను వివరించిన వీరేశం

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టణంలోని చీమలగడ్డ ఫ్లైఓవర్, కడపర్తి రహదారులను మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు వివరించారు.



రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి మొదటిసారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు తమ విధుల పట్ల దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించొద్దన్నారు నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు .సాగునీరు, తాగునీరు,విద్య, వైద్యం రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా చూడాలన్నారు. అనంతరం నల్గొండలో సర్వసభ్య సమావేశం ఉండడంతో వెళ్లిపోయారు.తర్వాత మండల సర్వసభ్య సమావేశ కొనసాగింది. సభలో మిషన్‌భగీరథ నీటిసప్లై, పనులు అసంపూర్తి పై ఎంపీటీసీ శ్రీరామ్ రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయాశాఖల అధికారులు మండల అభివృద్ధి నివేదికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయా, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ పాధురి గోవర్ధనశశిధర్ రెడ్డి ఎండిఓ జానయ్య, ఎమ్మార్వో శర్మ, ఎంపీటీసీలు, సర్పంచులు ,అధికారులు పాల్గొన్నారు.

నీలగిరిశాఖ పూర్తి సహాయ సహకారం అందిస్తుంది

● ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనితారాణి

నవతెలంగాణ-నల్గొండటౌన్



ప్రభుత్వం అందించే ప్రతి ప్రజారోగ్య విధి విధానాలను అమలు పరచడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరిశాఖ పూర్తి సహాయం, సహకారం ఇస్తుందని నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ బిల్డింగులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వైద్యం వికటించి రోగి మరణిస్తే అది వైద్యుడు చేసిన తప్పుగా హత్యా నేరంగా పరిగణించి వైద్యుడి పై ఐపిసి 304 సెక్షన్ కింద కేసు నమోదు చేసి శిక్షించే వారని పేర్కొన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహితలో ఈ నిబంధనను తొలగించడం అభినదనీయ మని అన్నారు. ఇక పై వైద్యం వికటిస్తే వైద్యుడి మీద సేవా లోపం కింద మాత్రమే శిక్ష అర్హులవుతారని అన్నారు. ఐఎంఏ తెలంగాణ స్టేట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ఈ కొత్త యాక్ట్ వలన డాక్టర్లకు కొంత ఉపశమనం తో మనస్పూర్తిగా, రోగులకు మంచి సేవలు అందించడానికి ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ యాక్ట్ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణం

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్

నవతెలంగాణ-దేవరకొండ



పార్లమెంటు భవనానికి రక్షణపై పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసినందుకు పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం దారుణమని, యావత్ ప్రజానికం ఈ ఘటనను ఖండించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బిజెపి ఎంపీల పాసులతో పార్లమెంటులోకి జొరబడి పొగ బాంబు లేసి నిరసన తెలుపడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు బయట కూడా నిరసన తెలుపడం, దీనిపైన సమగ్ర విచారణ జరపాలని పార్లమెంటు భవనానికి భద్రత లేదని, ఈ భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో, లోక్ సభలల నుండి 146 మంది ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. పార్లమెంటు భద్రతకు ముప్పు వాటిల్లే విధంగా చేసిన వ్యక్తిని వదిలిపెట్టి, ప్రశ్నించిన వాళ్లను 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడానికి వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చలకుర్తి ఎక్స్ రోడ్డులోని



పెద్దవూరలో..

డివైన్ మెర్సీ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రి క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపాల్ ఫాదర్ హెర్మెన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చీఫ్ గెస్టుగా ఫాదర్ మందుబాబు హాజరయ్యారు. విద్యార్థులు ఏసు ప్రభువు జననాన్ని వర్ణిస్తూ విద్యార్థులు జనన నాటకాన్ని ప్రదర్శించారు. శాంతా క్లాజ్ వేషధారణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రావడం చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపింది. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టు కున్నాయి. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థుకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సిస్టర్ అన్నమ్మ, ఫాదర్ జోసఫ్,ఉపాధ్యాయులు మాధురి, నగేష్, సరిత, అక్బర్, బాలాజీ, మహిత, నయిమ, విజయకుమారి, దేవిప్రియ, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా: హాలియా స్థానిక ట్రైం పాఠశాల లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినులు శాంతక్లాజ్ వేషాలతో అట పాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి గ ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి ప్రైమరీ ప్రిన్సిపాల్ నులక శ్వేత రెడ్డి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: సాగర్ హిల్ కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



హాలియాలో..

విద్యార్థులు శాంతా క్లాస్, దేవా దూతల వేషధారణలో ఆకట్టుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఒకరికొకరు క్రిస్మస్ బహుమతులు అందజేసుకున్నారు. అనంతరం



నాగార్జున సాగర్‌లో..

సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డాన్సులు వేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ, ఉపాధ్యాయులు నాగరాజు, రజియా ,మంగాదేవి, హుస్సేన్ బి, నాగమణి, హసీనా ,ఆమని ,మల్లికా, స్నేహలత ,నిహారిక, మరియం, విజయ్ ఉదయ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్నటువంటి శ్రీ కృష్ణ కృష్ణవేణి



కొండమల్లెపల్లిలో..

పాఠశాలలో శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అడ్వాన్స్ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్టా వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చండూరు: స్థానిక మరియా నికేతన్ పాఠశాల లో శనివారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా



చండూరులో..

నిర్వహించారు. విద్యార్థులు ఆట,పాటలతో, నృత్యాల తో అందరినీ ఆనందింప చేశాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితరాజు మల్లేష్‌లు హాజరైకే కట్ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వేడుకలో కరస్పాండెంట్ బాలశౌరి ముత్తు, ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-చండూరు



నెల 25న జరిగే క్రిస్మస్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని చండూరు ఆర్డీవో దామోదర్‌రావు తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పర్వదిన సందర్భంగా క్రిస్మస్ సోదరీ సోదరీమణులకు బట్టలపంపిణీ, విందుభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో చండూరు ఎంపీపీపల్లె.కల్యాణి, తహశీల్దార్ ఏ రవీందర్ రెడ్డి, చండూరు మున్సిపాలిటీ కమిషనర్ మణికరణ్, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ వరప్రసాద్, మండల లెవల్ అధికారులు, దైవ ఉపాసకులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి, కార్యాలయాన్ని పరిశీలించారు. మండలంలో ఉన్న జనాభా వివరాలు, ఓటర్ల సంఖ్య, ఓటర్ జాబితా, భూముల రిజిస్ట్రేషన్ వివరాలను తహశీల్దార్ అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, కంప్యూటర్లలో భూముల వివరాలను పరిశీలించారు. భూముల రీసర్వే ఎంతవరకు పూర్తయిందనే దానిపై ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో భూముల సమస్యాత్మక గ్రామాలు ఎంపిక చేసుకొని రీసర్వే చేయాలని ఆదేశించి నట్లు తెలుస్తుంది. ఇంకా మిగిలిన వున్న గ్రామాల్లో భూసర్వే పారదర్శకంగా నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. మండలం లో భూసర్వే మందకొడిగా జరుగుతండటంతో ఆర్డీవో తనిఖీ చేసి సర్వే ఎంతవరకు పూర్తి అయిందో తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జిట్ట స్వామి తల్లి జిట్ట నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి



పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకుని రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ మాజీ ఎంపీపీ బట్టు అరుణ ఐలేష్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జంపాల వెంకన్న ఆరూరి శ్రీశైలం ప్రజాపతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నెమ్మని గ్రామంలో చేనేత కార్మికుడు కుర్ర సత్యనారాయణ ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది, శనివారం మాజీ జెడ్పిటిసి అలుగువెల్లి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అలుగువెల్లి వివేకానంద రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం తో పాటు బియ్యం కిరాణా సామానును అందజేశార్ను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, నడింపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన ఫైళ్ళ నర్సింహా పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.వారి వెంట ఉయ్యాల శ్రవణ్, బుర్రి మల్లేష్, సర్వయ్య, వెంకన్న, క్రిష్ణ రెడ్డి, భద్రయ్య శివ, శంకర్,సురేష్, నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్యను ఆయన నివాసం వద్ద కాంగ్రెస్,ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు, ఎగిరి మల్లయ్య, బేడ బుడిగే జంగాల సంఘం అధ్యక్షులు, తూర్పాటి అబ్బులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలబోకే అందజేశారు.శాలువాతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా జెడ్పీ సమావేశం

- 46 అంశాలు, 10 శాఖలపైనే చర్చ
- హాజరైన సాగర్, దేవరకొండ, నకిరేకల్, మిర్యాలగూడ శాసనసభ్యులు
- మునుగోడు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు గైర్హాజరు

నవతెలంగాణ-నల్గొండ టౌన్

జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం తూతూ మంత్రంగా జరిగింది. ఈ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మిర్యాలగూడ, నకిరేకల్, దేవరకొండ, నాగార్జునసాగర్, నూతన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, బాలు నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, హాజరయ్యారు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, గైరాజరయ్యారు. సమావేశపు ఎజెండాలో అంశాలను చేర్చారు. ఎజెండా వారీగా 46 శాఖలను చర్చించాల్సి ఉండగా కేవలం10 శాఖలపైనే నామమాత్రంగా చర్చ నిర్వహించారు.

10 శాఖలపై మాత్రమే చర్చ..

సమావేశం ప్రారంభం కాగానే డీఆర్డీఏ శాఖపై చర్చ మొదలైంది. ఆ తర్వాత ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మత్స్య శాఖ, పశువైద్య శాఖ, విద్య, వైద్య రవాణా, ఎక్సైజ్, మార్కెటింగ్, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖలపై స్వల్పకాలిక చర్చ జరిగింది.

ఫోన్లలో ఉన్నతాధికారులు బిజీ

ఒకవైపు జిల్లాలోని సమస్యలపై సమావేశంలో చర్చ జరుగుతుండగా మరోవైపు జిల్లా ఉన్నతాధికారులు ఫోన్లలో బిజీగా గడిపారు. సమావేశాలతో మాకేంటి సంబంధం అన్నట్టుగా వ్యవహరించారు. జిల్లా అధికారులు హెూదాలో ఉండి ఫోన్లలో నిమగ్నమై తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పట్టి పట్టనట్టుగా ఉన్నారు. తమ శాఖకు సంబంధించి చర్చ అయిపోగానే హమ్మయ్య అంటూ తీరిగ్గా ఫోన్లలో లీనమైపోయారు.

అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు..

ప్రభుత్వ కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని చండూర్ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మునుగోడు జడ్పిటిసి నార బోయిన స్వరూపారాణి అన్నారు. చండూర్ రెవెన్యూ ప్రారంభోత్సవ సమరంలో శిలాఫలకంపై స్థానిక జెడ్పిటిసి పేరు పెట్టలేదని, అంతకుముందు మన ఊరు మన బడి కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కూడా ఇదే విధంగా జరిగిందని ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు గౌరవం లేదా అని ఆయన మండిపడ్డారు. వెంటనే ఇంచార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ప్రోటోకాల్ విషయంపై తన దృష్టికి వచ్చిందని మరోసారి ప్రోటోకాల్ విషయంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలకు సన్నబియ్యం అందడం లేదు:



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన సన్న బియ్యం అందడం లేదని దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా మార్చి సరఫరా చేయడంతో ఆ బియ్యం గంజి పట్టి ముద్ద అవుతుందని అన్నారు. దీని ద్వారా పాఠశాల విద్యార్థులు కడుపునిండా భోజనం చేయలేకపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిజమైన సన్నబియ్యం పంపిణీ చేసి విద్యార్థులకు ఆకలి తీర్చాలని అన్నారు. పాఠశాలలకు బియ్యం పంపిణీలలో 50 కేజీల తూకం ఉండడం లేదని అధికారులు వెంటనే స్పందించి ఆ తూకాన్ని పాఠశాల వద్ద వేసి అందజేయాలని సూచించారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఆందోళనకరంగా ఉంది: దేవరకొండ ఎమ్మెల్యే నినావాత్ బాలు నాయక్

రాష్ట్రంలోవిద్యావ్యవస్థ ఆందోళనకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో సింగల్ టీచర్‌ని కూడా నియమించలేదన్నారు. విద్యావ్యవస్థలో టీచర్ల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల యూనియన్‌తో మీటింగ్ పెట్టి సింగల్ స్కూల్ సమస్య తీరుస్తామని తెలిపారు. పాఠశాలలు రద్దు చేయడం వల్ల విద్యావ్యవస్థ తీవ్ర ఇబ్బందుల్లో పడ్డదని అన్నారు. మూతబడిన స్కూలను తిరిగి తెరిపిస్తామని తెలిపారు. గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. డిండి ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు.

రోడ్లు మరమ్మతులు చేయాలి :నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకరేకల్ నియోజకవర్గంలోని తాటికల్, కడపర్తి రోడ్డు కంకర తేలి వాహనదారులు నడిచే పరిస్థితి లేదని అధికారులు వెంటనే ఆ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. రోడ్డు గుంతలు పడి ఉండడం వల్ల రాత్రివేళలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

నూతన ఎమ్మెల్యేలకు సన్మానం..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది మొదటిసారిగా జిల్లా సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లను జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. సందర్భంగా ఫార్మర్స్ డే సందర్భంగా రైతులనుసన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్థాయి సంఘాల సభ్యులు వీరే..

బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ శాసన సభ్యులుగా నూతనముగా ఎన్నిక అయినందున వీరిని జిల్లా ప్రజా పరిషత్తు, నల్లగొండ యొక్క 2వ స్థాయి సంఘం (గ్రామీణాభివృద్ధి) లో ఎంపిక చేయుటకు తీర్మాణమును సభ్యులు ఆమోదము తెలిపారు.

నేనావత్ బాలు నాయక్ దేవరకొండ శాసన సభ్యులుగా ఎన్నికైనందున వీరిని జిల్లా ప్రజా పరిషత్తు, నల్లగొండ యొక్క 1వ స్థాయి సంఘం (ప్రణాళిక మరియు ఆర్థికము) లో ఎంపిక చేయుటకు సభ్యులు ఆమోదము తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యులుగా నూతనముగా ఎన్నిక అయినందున వీరిని జిల్లా ప్రజా పరిషత్తు, నల్లగొండ యొక్క 5వ స్థాయి సంఘం (మహిళా సంక్షేమము) లో ఎంపిక చేయుటకు సభ్యులు ఆమోదము తెలిపారు.

మందుల సామేలు తుంగతుర్తి శాసన సభ్యులుగా నూతనముగా ఎన్నిక అయినందిన 45 స్థాయి సంఘం లో ఎంపిక చేయుటకు సభ్యులు ఆమోదము తెలిపారు.

కుందూరు జయవీర్ రెడ్డి నాగార్జున సాగర్ శాసన సభ్యులుగా నూతనముగా ఎన్నికైనందున 8వ స్థాయి సంఘం (సాంఘీక సంక్షేమము) లో ఎంపిక చేయుటకు తీర్మాణమును సభ్యులు ఆమోదము తెలిపారు.

వేముల వీరేశం నకిరేకల్ శాసన సభ్యులుగా నూతనముగా ఎన్నిక అయినందున 8వ స్థాయి సంఘం (సాంఘీక సంక్షేమము)లో ఎంపిక చేయుటకు సభ్యులు ఆమోదము తెలిపారు.

సమావేశములో ఆమోదం తీర్మాణములు..

తేది 01.08.2023 నుండి 30.09.2023 వరకు జిల్లా ప్రజా పరిషత్తు నల్లగొండ, కార్యాలయ నిర్వహణ నిమిత్తం 16 శాతము సాధారణ నిధుల నుండి కార్యాలయ నిర్వహణ కోరకు ఖర్చు చేసిన నిమిత్తము తీర్మాణమును సభ్యులు ఆమోదం తెలిపారు. 06.08.2023 నుండి 16.10.2023 నాటికి జిల్లా పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరు చేయబడిన మొత్తం (39) పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. ముషంపల్లి- కన్నేకల్ జంక్షన్ వయా ధర్మాపురం రహదారి పంచాయతీరాజ్ యాజమాన్యం క్రింద ఉన్న రహదారులను ఆర్అండ్‌బి యాజమాన్యం రహదారులుగా బదిలీ గావించుటకు సభ్యులు ఆమోదము తెలిపారు.



పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం విచారకరం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భారత పార్లమెంటులో ముష్కరులు దాడి చేస్తే అట్టి భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో 146 మంది పార్లమెంట్ సభ్యులను ఒకేసారి సస్పెండ్ చేయడం బిజెపికి చెల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలంలోని చట్టాలను సవరిస్తున్నామని చెబుతున్న బిజెపి ఎలాంటి చర్చ లేకుండానే మోజువాని ఓటుతో ఆమోదింప చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ముష్కరులకు పార్లమెంట్ ప్రవేశానికి అనుమతి టోకెన్లు ఇచ్చిన పార్లమెంట్ సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జెల్లల పెంటయ్య, మండల పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సర్వమతాలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సర్వ మతాలకు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్య ఇస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.నార్కట్‌పల్లి పట్టణంలో నిసిఎఫ్‌జి చర్చి వద్ద క్రిస్టియన్‌లకు ప్రభుత్వం అందిస్తున్న కానుకను (దుస్తువులను) శనివారం అందజేసినారు, అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపి, విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ అభయ హస్తం అని పేర్కొన్నారు. గ్రామాల్లో కావలసిన మౌలిక వసతుల ఏర్పాటు నిత్యం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,యాదగిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, గ్రామ. సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి , ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. బత్తుల ఉషయ్యా, తుల్లాయి సర్పంచ్ కొండయ్య, ఫాదర్ జూలియస్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చెస్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తమిళనాడు రాష్ట్రంలోని వేలూరు లో డిసెంబర్ 25 నుండి 30 వరకు జరిగే 67వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చెస్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కోచ్ గా, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి, చిట్యాల జిల్లా ప రి ష త ప్రధానోపాధ్యాయులు కొసనం కరుణాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. 14,17,19 వయసు విభాగాల్లో బాల బాలికలకు జరిగే ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున 15 మంది బాలురు 15 మంది బాలికలు పాల్గొంటారు. ఈనెల 18 నుండి 20 వరకు మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల నుండి తెలంగాణ జట్లను ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు కన్వీనర్ గా వ్యవహరించిన కరుణాకర్ రెడ్డిని రాష్ట్ర జట్టు కోచ్గా, ఎస్ జి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె రామ్‌రెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి పరిమళ కుమారి ఎంపిక చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి అండర్ 19 విభాగంలో దివ్య భవాని, అండర్ 14 విభాగంలో రమ్య లు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కరుణాకర్ రెడ్డి తెలిపారు.



యువత అన్ని రంగాలలోనూ రాణించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

యువత విద్యతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన యువజనోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని యువత ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా యువజన, క్రీడల అధికారి బి. వెంకట్ రెడ్డి , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య లు పాల్గొని మాట్లాడారు.అనంతరం జిల్లా స్థాయి యువజనోత్సవాలలో అన్నీ విభాగాలలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన వారికి మేమేంటోలు,మెరిట్ సర్టిఫికెట్లను అందించారు.

ప్రజల సమస్యలపై పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్



నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుదాం అని సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు నిర్వహిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండల కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసిందని దు య్యబట్టారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని పార్లమెంట్లో మాట్లాడేందుకు ప్రయత్నించిన ఎంపీలను సస్పెండ్ చేస్తూ బయటికి గెంటి వేస్తున్నారని అప్రజా స్వామికంగా కేంద్ర ప్రభుత్వం వివరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికైన నూతన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అప్పుల కుప్ప అంటూ వాగ్దానాల నుండి దాటవేయుటకు ప్రయత్నించడం సరికాదని వెంటనే రైతు బంధు వేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి నిధులు కేటాయింపు చేయుటకు ప్రయత్నం చేయాలని నల్లగొండ మండలంలో ప్రతి గ్రామానికి సాగునీరు అందించుటకు ప్రయత్నించాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణం అన్నారు మండలంలో నర్సింగ్ బట్ల ముషంపల్లి పెద్ద సూరారం రూట్లలో పల్లె వెలుగు బస్సులు నడపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పోలే సత్యనారాయణ, బొల్లు రవీందరు, ఉప్పుల గోపాలు, కోట్ల అశోకరెడ్డి, అంజయ్య, కుర్తాల భూపాలు, వెంకన్న, గోలి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పరామర్శ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నల్గొండ ఐకాన్ హాస్పిటల్ లో గుండె నొప్పితో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన రిటైర్డ్ బిక్షమాచారి భార్య అరుణ కు శనివారం టీచర్స్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుల దైద రవీందర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ స్థానిక ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాపోలు వెంకటేశం పలువురు పరామర్శించారు.

యాదాద్రిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

- ఉత్తర ద్వారం గుండా నారసింహుని దర్శనం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్టలో శనివారం, వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఉదయం 6:42 గంటలకు వైకుంఠనాథుడుగా దర్శనమిచ్చారు. ఆలయ చరిత్రలో నరసింహుడు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇవ్వడం ఇది రెండోసారి. ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకునేందుకు స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తుల నరసింహనామస్మరణతో ఆలయ తిరువీధులు మారుమోగాయి. ఉదయం 8 గంటల వరకు ఉత్తర ద్వారం గుండా దర్శనం అనంతరం స్వామివారిని ఆలయ ముఖ మండపంలో వేంచేపు చేసి సాయంత్రం వరకు ఉత్తర ద్వారం గుండా భక్తులకు అనుమతి ఇచ్చి దర్శన భాగ్యం కల్పించారు.

ఆలయ వేళల్లో మార్పులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ వేళల్లో మార్పులు చేసినట్టు ఆలయ ఇన్‌చార్జి ఈవో రామకృష్ణారావు తెలిపారు.యాదాద్రిశుడిని దర్శించుకున్న మంత్రి తుమ్మల, బీర్ల ఐలయ్య, నాయిని రాజేందర్‌వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనతోపాటు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారి సేవలో పాల్గొనగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.

నారసింహుడి సేవలో ప్రభుత్వ విప్ ఐలయ్య

వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ అధికారులు స్వాగతం పలికి ఉత్తర రాజగోపురం ద్వారా స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు, ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు.

యాదాద్రిలో ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

ప్రముఖ పుణ్యమైన యాదాద్రి లక్ష్మీ నారసింహస్వామి వారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారిని, ఆళ్వార్, పురప్పాటు సేవను ఆలయ తిరు వీధులలో ఊరేగించారు. ఈ సేవలను ఆలయ పండితులు నాలాయిర దివ్య ప్రబంధ పారాయణంతో ఊరేగించి స్నాపన మండపంలో నవకలశాభిషేకం చేపట్టారు. సాయంత్రం శ్రీ స్వామి వారు మత్స్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

పాతగుట్టలో ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చిన నారసింహుడు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారికి అనుబంధ దేవాలయమైన పాతగుట్ట ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని స్వామి వారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు వైకుంఠ ఏకాదశి విశిష్టతను వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.

జీవో నెం.46ను రద్దు చేయాలి: జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ ప్రభుత్వం గత ఏప్రిల్ లో తెచ్చిన జీవో 46 వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా అభ్యర్థులకే అధిక మేలు జరుగుతుందని, 50 శాతం ఉద్యోగాలు ఈ జిల్లాల వారికే కేటాయించారని, దీనివల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ జీవో వల్ల చాలా మంది యువకులు సొంత రాష్ట్రంలో నే స్థానికేతరులుగా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. 50 శాతం పోస్టులు కేవలం ఈ మూడు జిల్లాల వారికే ఇవ్వడం న్యాయం కాదన్నారు. గతంలో మాదిరిగానే నియామకాలు చేపట్టి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.



విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలో 23వ వార్డు పోచమ్మవాడ, కామునికంత, ఇందిరానగర్ పురాతనమైన శిథిలవ్యవస్థలో ఉన్న స్తంభాలను, రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను తొలగించి, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని,లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని పట్టణ విద్యుత్ అధికారి(ఏఈ) సాయికృష్ణకు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో వార్డు పర్యటన చేయించి విద్యుత్ స్తంభాల సమస్యలను ప్రత్యక్షంగా విద్యుత్ అధికారితో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ పోచమ్మవాడలో పదేండ్లకింద బోర్గం భిక్షపతి ఇంటి వద్ద అనాలోచనతో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం వల్ల అట్టి వీధిలోకి చెత్త ఆటోలు, నీళ్ల ఆటోలుగానీ, అంబులెన్స్‌లు గాని వెళ్లలేకుండా రోడ్డు మధ్యలో స్తంభం ఉండడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.మమ్మయమ్మగుడి వద్ద విద్యుత్ స్తంభం శిథిలావస్థలో ఉండడం వల్ల స్తంభం ఎప్పుడు కూలిపోతుందని ప్రజలు భయాందోళన గురవుతున్నారన్నారు. ఇందిరానగర్ ఎస్సీ కాలనీకి సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎల్బీనగర్‌కు, ఇందిరానగర్‌కు, పోచమ్మవాడకు ఒకటే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల ప్రతిరోజు రెండు మూడు సార్లు విద్యుత్ అంతరాయం కలగడంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇందిరానగర్ లో విద్యుత్ లోఓల్టేజీ సమస్య తీవ్రంగాఉందని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించి ఏఈ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు రాములమ్మ కావ్య, రాధిక, విజయ, మంగ, కాంగ్రెస్ నాయకులు పాదం శ్రవణ్, పోకల నాగరాజు,తోట మహేందర్, రాజు, విద్యుత్ లైన్‌మెన్‌లు శ్రీధర్, బాబురావు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్‌ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్‌

పట్టణంలోని జయ పాఠశాల నందు విద్యార్థులు సెమి క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేరిమాత, దేవదూతలు, గొర్రెల కాపరులు , శాంతాక్లాజ్‌ తాతయ్య వేషధారణలతో అలరించారు. యేసు ప్రభువు పుట్టుకను తెలిపే నాటకాన్ని ప్రదర్శించారు. శాంతాక్లాజ్‌ తాతయ్యలు, పిల్లలకు చాక్లెట్‌ పంచుతూ అలరించారని పాఠశాల కరెస్పాండెంట్‌ జయ వేణుగోపాల్‌ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతగా సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

- ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి శ్యాంసుందర్‌

నవతెలంగాణ-కోదాడరూరల్‌

నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి అని ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి శ్యాంసుందర్‌, జూనియర్‌ సివిల్‌ అడిషనల్‌ జడ్జ్‌ భవ్యశ్రీ లు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోర్టు ఆవరణలో జిల్లా కలెక్టరేట్‌ నుండి మంజూరైన సుమారు పది లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి శ్యాంసుందర్‌, జూనియర్‌ సివిల్‌ అడిషనల్‌ జడ్జ్‌ భవ్యశ్రీ లు శంకుస్థాపన చేసి మాట్లాడారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను గుత్తేదారులు నాణ్యంగా పూర్తి చేయాలన్నారు. పట్టణంలో కోర్టుల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షులు దేవ బత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్‌ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధువు శరత్‌ బాబు, కోశాధికారి పాషా, బార్‌ అసోసియేషన్‌ మాజీ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సిలువేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య బార్‌ అసోసియేషన్‌ సభ్యులు సీనియర్‌ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

నవతెలంగాణ-కోదాడరూరల్‌

పట్టణంలో శ్రీ రంగాని గుడి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తి, శ్రద్ధతో ఘనంగా శనివారం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆలయంలో స్వామివారిని భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు. శ్రీరామచంద్రుడు, శ్రీకృష్ణ భగవానుడు,శ్రీ రఘునాథ స్వామి వారిని తిరొక్క పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌ గుడుగుంట్ల రంగయ్య, ధర్మకర్త వేనేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌ పైడిమర్రి సత్తిబాబు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, లక్ష్మణాచార్యులు, ఉపేంద్రచార్యులు,సాయి రాఘవాచార్యులు పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్‌

పట్టణంలోని సన్నిధానంలో ప్రతి సంవత్సరం అయ్యప్పలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షులు రాజ్‌ థిస్‌ పాండే శనివారం అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో హుజూర్నగర్‌ రోడ్డులో గాలి శ్రీనివాస్‌ నాయుడు స్వామి నిర్వాహకులు నిర్వహిస్తున్న సన్నిధానం వద్దకు ఆయన ప్రత్యేకంగా హైదరాబాద్‌ నుంచి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస్‌ స్వామి రాజ్‌ దిస్‌ పాండే ను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజాపాలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ సిగ్నల్స్‌ మరమ్మతులకు చర్యలు

నవతెలంగాణ-కోదాడరూరల్‌

ట్రాఫిక్‌ సిగ్నల్స్‌ మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాహుల్‌ హెగ్డే అన్నారు .శనివారం పట్టణంలో బస్టాండ్‌ సెంటర్‌లో ట్రాఫిక్‌ పరిశీలించి మాట్లాడారు. అనంతగిరి రోడ్డులో ట్రాఫిక్‌ సమస్య, ట్రాఫిక్‌ సిగ్నల్స్‌ సమస్యలను విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ట్రాఫిక్‌ క్రమబద్ధీకరణకు చర్యలు చేపడతామని. ట్రాఫిక్‌ నియంత్రణకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్‌ సిగ్నల్స్‌ మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి పునరుద్దీకరణ త్వరలో చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సీఐ రాము, ట్రాఫిక్‌ ఎస్‌ఐ రాంబాబు, పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌

పట్టణంలోనే పురాతన ఆలయమైన వేణుగోపాల రామచంద్రస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ప్రాతఃకాలంనే ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం ఏర్పాటు చేశారు ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనం చేసుకుని పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్‌ అసిస్టెంట్‌ శ్రీనివాసరావు రాఘవాచార్యులు నరసింహ చార్యులు శ్రీనివాస చార్యులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలోవైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీస్వామివారికి ఉత్తరద్వారదర్శనం,స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్షతులసీ దళార్చన చాలా వైభవోపేతంగా ఆలయఅర్చకులు శ్రీమాన్‌ కృష్ణమాచార్యులు మరియు బ్రహ్మశ్రీ మనోహరశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగినది. సుమారు 600ల మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు తీసుకొని తరించారు. 26/12/2023.తేదీనమార్గశిరమాస పౌర్ణమి సందర్భంగా శ్రీసుదర్శనహోమం జరుగునని ఆహోమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులను కోరారు.

విద్యార్థులు సాంస్కృతిక రంగాల్లోనూ రాణించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్‌

విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కళా రంగాల్లో రాణించడం అభినందనీయమని కళాశాల చైర్మన్‌ డాక్టర్‌ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో పట్టణంలోని కిట్స్‌ కళాశాల పాలిటెక్నిక్‌ విద్యార్థిని ధరావత్‌ శైలజ జానపద నృత్యంలో జిల్లాలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. విద్యార్థిని అభినందనస్తూ ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు సాంస్కృతిక కళారంగాల్లో ప్రత్యేక శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కళా విద్య క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. కాగా శైలజ జిల్లా యువజన , క్రీడల అధికారి వెంకట్‌ రెడ్డి చేతుల మీదుగా మెమెంటో ప్రశంసాపత్రం అందుకుంది. ఈ సందర్భంగా శైలజను కళాశాల అకడమిక్‌ అడ్వాయిజర్‌ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్‌ సిహెచ్‌ నాగార్జున రావు ప్రిన్సిపాల్‌ గాంధీ ,డాన్స్‌ మాస్టర్‌ ప్రేరిని నాగేశ్వరరావు, హెచ్వోడీలు అధ్యాపకులు అభినందించారు





కొండమల్లేపల్లిలో..

ఘనంగా వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్‌

వైకుంఠ ఏకాదశి వేడుకలను శనివారం మండలంలోని అవంతీపురంలో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, తహసిల్దార్‌ హరిబాబులు స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పల్లకి సేవ, ఉత్తరం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్‌ శరత్‌బాబు, ప్రశాంత్‌, రాంప్రసాద్‌, పద్మయ్య, రామకోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాంబాబు, నాగయ్య రామాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాలటౌన్‌: చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో శ్రీ ఆండాళ్‌ శ్రీ ఆళ్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు శ్రీరంగం పాండురంగ ఆచార్యులు మూలమూర్తులకు, ఉత్సవమూర్తులకు పంచామృతములతో అభిషేకం తిరుమంజనోత్సవం నిర్వహించి పుష్పమాలంకరణ గావించారు. ఉదయం 6:00 గంటలకు భగవన్నామ సంకీర్తన, మహిళలు మంగళారతులతో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. తిరుప్పావై ప్రావిడ ప్రబంధ పారాయణం సామూహికంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌ దుబ్బాక శోభ వెంకటరెడ్డి దంపతులు, ఆలయ వ్యవస్థాపక చైర్మన్‌ పాపని జనార్దన్‌ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ భక్తబృందం చైర్మన్‌ ముషం రామస్వామి, ఉపాధ్యక్షులు గుర్రం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి, కేబుల్‌ టీవీ ప్రసారకులు ముషం శ్రీనివాస్‌, కోశాధ్యక్షులు ఆనందం కృష్ణయ్య, మిర్యాల సత్యనారాయణ, చెరుపల్లి గోవర్ధన్‌, పులిపాటి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ముక్కోటి ఏకాదశి వేడుకలను శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని మల్లెల గట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవి లక్ష్మీదేవితలకు అభిషేకాలు చేసి శ్రీ వెంకటేశ్వర స్వామికి పుష్పార్చన చేసి ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుంభం మనోహర్‌ సునీత రెడ్డి, కేసాని లింగ రెడ్డి అరుణ, జైపాల్‌ రెడ్డి, సైదిరెడ్డి, నాగేంద్రమ్మ ,కళమ్మ ,రాధ, సరిత, అర్చకులు మురళీ శర్మ, ప్రవీణ్‌ కుమార్‌ శర్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని గుమ్మకొండ కొండల్‌ రెడ్డి ఫంక్షన్‌ హాల్‌ లో శనివారం చెరుకు శ్రీరామ్‌ గౌడ్‌ అయ్యప్ప(గురు స్వామి) యొక్క18వ మెట్టు మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌ రెడ్డి,చంద్రమోహన్‌ నాయర్‌ (గురుస్వామి),పగడాల కనకయ్య మెమోరియల్‌ ఫౌండేషన్‌ చైర్మన్‌ పగడాల ముత్తు,సర్పంచ్‌ నల్ల యాదయ్య,బిఆర్‌ఎస్‌ మండల ఉపాధ్యక్షులు గంట కృష్ణ సాగర్‌,నామాపురం ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్‌,వందుల రాములు,పగడాల రఘు,పగడాల నగేష్‌ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన బొడ్డు ఎల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని సర్పంచ్‌ నిర్మల లూర్థయ్య ద్వారా మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్య మేల్కి, కొయ్య ఆరోగ్యం, మార్నేని అనిల్‌, వార్డు సభ్యులు రాములు, మార్నేని కిరణ్‌, మార్నేని సుమన్‌, మార్నేని తోమాస్‌ పాల్గొన్నారు.

గత పాలకులు వదిలేశారు.. మీరైనా పట్టించుకోండి

- గుడిపల్లి నుండి కేశమనేనిపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ కోసం ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-గుడిపల్లి

తొమ్మిదేళ్లుగా గత పాలకులు పట్టించుకోకుండా గుడిపల్లి నుండి కేశమనేనిపల్లి రోడ్డును పట్టించుకోకుండా గాలికి వదిలేసారు ఏళ్ల గడిచినా రోడ్డును వేయలేకపోవడం మరియు మరమ్మతులు చేయకపోవడం అధికారం నిర్లక్ష్యం వైఖరికి నిదర్శనంగా మారింది. ఈ రోడ్డు నిర్మాణం పని పూర్తయితే మండల కేంద్రానికిరా ఇరువైపుల నుండి ఇదే రహదారి ప్రధానమవుతుంది ఈ మార్గం ద్వారా రోజుకు వందలాదిమంది ప్రయాణిస్తూ ఉంటారు గత పాలకులు నిర్లక్ష్యం వ్యవహరించడంతో పనులు పూర్తి కాలేదని ప్రస్తుత ప్రభుత్వం లోనైనా రోడ్డు పనులు వేగవంతం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు కాంగ్రెస్‌ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్‌ వేసిన రోడ్‌ లే మళ్లీ ఆయనే వేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన 9 సంవత్సరాలైనా పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు ప్రస్తుత పాలకులతోనైనా రోడ్డు నిర్మాణములు పూర్తి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు ఈ రహదారి ఏర్పడితే మండలంలోని గన్‌ పల్లి కొండపురం భీమనపల్లి నెమలిపురి కి ప్రధాన రహదారి అవుతాయి. రోడ్డు తొవ్వి గుంతలు ఏర్పడడంతో ప్రయ వలన ప్రజలు తీవ్ర ఇబన వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

అద్దె కోసమే ఆర్భాటంగా టీ హబ్‌ ప్రారంభం

- మాజీమంత్రి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం మారితే కిరాయి రాదనే ఉద్దేశంతో ముందుగానే టీహబ్‌ను మార్చారని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక మున్సిపల్‌ షాపింగ్‌ కాంప్లెక్స్‌ భవనంలో ఉన్న టీహబ్‌ను ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.టీ హబ్‌ ను పాత కలెక్టర్‌ కార్యాలయం నుండి మున్సిపల్‌ షాపింగ్‌ కాంప్లెక్స్‌ భవనంలోకి ఎందుకు మార్చినట్లని ఆయన ప్రశ్నించారు.లేని కంపెనీల పేరుతో హడావుడిగా ప్రారంభించారని ఆరోపించారు.నిరుద్యోగ యువతను ఎమ్మెల్యే జగదీష్‌ రెడ్డి మోసం చేశారని ధ్వజమెత్తారు. భవనంలో వసతులు లేనప్పుడు ఎందుకు ప్రారంభించారని మండిపడ్డారు.నిరుద్యోగ యువత నైపుణ్యాన్ని పెంచుకొని ఉద్యోగం సాధించాలని కోరారు.శాశ్వత ఐటీ హబ్‌బిల్డింగ్‌ మంజూరు చేయాలని ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసి విన్నవిస్తానని వెల్లడించారు.సూర్యాపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కావాల్సినప్రణాళికలను ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు.